


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 24 | శనివారం 24 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


## నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

### ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు.

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి
చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి
రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు

2లో



# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

## రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు

ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు



2లో

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం



ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం
వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల

2లో

# కేరళలో కొత్త రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా..



కేరళలో మూడు అమృత్ భారత్, ఒక ప్యాసింజర్ రైలును ప్రారంభించిన ప్రధాని
తిరువనంతపురం నుంచి తెలంగాణలోని చర్లపల్లికి కొత్త అమృత్ భారత్ సర్వీసు
నాన్-ఏసీ కోచ్‌లలోనూ సీసీటీవీ, చార్జింగ్ సాకెట్ల వంటి మెరుగైన సౌకర్యాలు
సామాన్యులకు తక్కువ ధరలో సౌకర్యవంతమైన ప్రయాణం లక్ష్యంగా ఈ రైళ్లు
ఈ కొత్త రైళ్ల నిర్వహణ బాధ్యతలను చూడనున్న దక్షిణ రైల్వే

ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో కొత్త రైల్వే సేవలకు ఈరోజు పచ్చజెండా ఊపారు. తిరువనంతపురం నుంచి మూడు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఒక ప్యాసింజర్ రైలును ఆయన ప్రారంభించారు.

# నారా లోకేశ్ జన్మదినోత్సవం



మంత్రులు,ఎమ్మెల్యేలు,ఇతర ప్రజాప్రతినిధులుఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్



2లో

సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా
కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు

# వ్యవసాయం ఓ విజ్ఞానం

జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు

2లో



## సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం

శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్

రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ÷ాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల తిరుపతిలో చర్చాగోష్టి నిర్వహించారు.

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు



చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య

చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు.

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం



తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు.

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరాగానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు రూ.1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు.

ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫైనాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు.అంతేకాకుండా.. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల లింకేజీ, కేంద్ర పథకాలు, స్టార్టప్‌లకు బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ముున్సిపల్ కేంద్రంలో భారీ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వస్తున్న మంత్రులు.

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి డా.శబరీష్



కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరిలు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ లతో కలిసి హాజరవనున్నారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్, డి.ఎస్పి తిరుపతిరావు, కేసముద్రం సిఐ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్, నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబులతో కలిసి హెలిప్యాడ్, సభాస్థలిని పరిశీలించారు. సభాస్థలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కాంగ్రెస్ నాయకులకు సూచించారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలో ఆర్టీసీ బస్టాండ్, 50 పడకల హాస్పిటల్, స్త్రీశక్తి భవన్, 60 కోట్లతో చేపట్టనున్న మున్సిపాలిటీ 16 వార్డుల అంతర్గత అభివృద్ధికి పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

### మత్తు పదార్థాల రవాణా వాడకంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.

### విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలలో విస్తృత ప్రచారం కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్, జనవరి 23(నంది పత్రిక):శుక్రవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా స్థాయి నార్కోటిక్, నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదు అవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. డ్రగ్స్ నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ దుకాణాల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు, సంస్కృతిక సారధి సభ్యులచే, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటెలిజెన్స్ విభాగం వారు ఆర్టీసీ బస్సులు, ట్రైన్స్ తదితర ప్రదేశాలలో నిత్యం తనిఖీలు నిర్వహించి నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్ పెక్టర్ చిరంజీవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీను, కలెక్టరేట్ సూపర్డెంట్ రాజేష్, డాక్టర్ శ్రావణ్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23, నంది పత్రిక 18 సంవత్సరములు నిండిన ప్రతిపౌరుడి ఓటరు నమోదు చేయుటకు, అలాగే మరణించిన వారి ఓట్లను తొలగించుటకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆళ్లగడ్డ మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ల ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని పొలిటికల్ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు నమోదు కొరకు , అలాగే మరణించిన ఓటర్లను తొలగించుటకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రతి బూత్ నందు ఏజెంట్లను మీరే నియమించుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆరు మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఐక్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి మాజీ ఎమ్మెల్యే గంగుల



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23, నంది పత్రిక రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పని చేయాలని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రా రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ వైస్సార్సీపీ విస్తృత స్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సంస్థాగత కమిటీల నిర్మానం ప్రధాన లక్ష్యమని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వారు తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, వైసిపి ఆళ్లగడ్డ నియోజక వర్గం పరిశీలకులు బుడ్డా శేషారెడ్డి, విజయ పాల డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా మస్తాన్నియామకం

### ప్రజాపవర్ ఎడిటర్ కు దక్కిన గౌరవం.

### అభినందనలు తెలిపిన పలువురు పాత్రికేయులు



నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . (నంది పత్రిక ):జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా 'ప్రజాపవర్' తెలుగు దినపత్రిక ఎడిటర్ మస్తాన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు శుక్రవారం వెలువడ్డాయి.మస్తాన్ గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపిస్తూ, 'ప్రజాపవర్' పత్రిక ద్వారా జర్నలిజంలో తనదైన ముద్ర వేశారు. ఆయన సీనియారిటీని, వృత్తి పట్ల ఉన్న అంకితభావాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. కమిటీ సభ్యునిగా జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. జిల్లా కమిటీ సభ్యునిగా నియమితులైన మస్తాన్‌కు పలువురు పాత్రికేయ మిత్రులు, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రముఖులు అభినందనలు తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పాత్రికేయులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టుల హక్కుల కోసం పాటుపడతానని ఈ సందర్భంగా మస్తాన్ పేర్కొన్నారు.

## మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ.456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్–2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్–2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

## వ్యవసాయం ఓ విజ్ఞానం

'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు.

# సరస్వతి దేవి కృప విద్యార్థులందరిపై ఉండాలి

## డాక్టర్ రామకృష్ణారెడ్డి, చైర్మన్. రామకృష్ణ డిగ్రీ విద్యాసంస్థలు.






నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ). శ్రీరామకృష్ణ డిగ్రీ కాలేజీలో ఘనంగా వసంత పంచమి వేడుకలుశ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో వసంత పంచమి వేడుకలు శాస్త్రోక్తంగా మరియు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వసంత పంచమి విద్య, విజ్ఞానం, సృజనాత్మకతకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యలోనే కాకుండా జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కష్టపడే తత్వం, విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులందరూ విద్యార్థి దశలో చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని దేశానికి సమాజానికి సేవ చేసే గొప్ప స్థానాలలో ఉంటూ దేశ సౌభాగ్యాన్ని పెంపొందించాలని అన్నారు. ప్రకృతికి అనుగుణంగా వచ్చే పండుగలలో వసంత పంచమి సరస్వతీ పూజ అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుందని ఇవి మన భారత దేశ సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలను విద్యార్థులను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.ఎస్. ప్రగతి మేడం మాట్లాడుతూ, వసంత పంచమి మన భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని, విద్యార్థులు ఈ రోజు ప్రాముఖ్యతను అర్థం చేసుకుని విద్యపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులచే సరస్వతి దేవి పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాలేజీ సిబ్బంది డాక్టర్ లలితా సరస్వతి, విజయకాంత్, మురళీధర్, మహేష్ గుప్తా, యు వి ఎస్ కుమార్, సంపత్ కుమార్, ఆంద్రూస్, శ్రీమతి హిమబిందు, మద్దిలేటి తదితరులు కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆధ్యాత్మికతతో పాటు విద్యాపట్ల ఆసక్తిని పెంచాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులందరికీ ప్రసాద వితరణ చేశారు.

# నూతన పింఛన్లు మంజూరు చేయాలి... సిపిఎం

**నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు**

**డప్పు కళాకారులకు రెండు ఎకరాలు భూమి ఇవ్వాలి**

**నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి**

జూపాడు బంగ్లా జనవరి 23( నంది పత్రిక) మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ ఎం.కర్ణ, ఆకుల రాము ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని, మార్చి ఆఖరి వరకు కెసి కెనాల్ కు నీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. మండలంలోని నిరుపేదలకు ఇంటి స్థలాలు పక్కాగృహాలకు నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు . మండలంలోని భాస్కరపురం, పారుమంచాల తదితర గ్రామాల్లోని ఎస్సీ, బీసీ కాలనీలలో డ్రైనేజీలు నిర్మించాలని రైతులు పండించిన కందులుకు మద్దతు ధరతో ప్రభుత్వం జూపాడుబంగ్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. డప్పు కళాకారులకు 7000 పెన్షన్ పెంచాలని డప్పు, గజ్జలు డ్రెస్సు ఇవ్వాలని డప్పు కళాకారులకు సెల్ఫ్ డిక్లేషన్ ద్వారా పెన్షన్ ఆన్లైన్ చేయాలి, ప్రతి డప్పు కళాకారునికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. గుంతలు తీసే కాటి కాపరి బేగరీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డు మంజూరు చేయాలని వారికి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు . మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి జాబు కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి పెరిగిన ధరలకు అనుకూలంగా రోజు వేతనం 700 ఇవ్వాలని పనిముట్లు ఇవ్వాలని తంగడంచ చెక్ పోస్ట్ వద్ద యూటర్న్ నియమించాలని.తదితర సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్, దేవరాజు, నూర్జహాన్ స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.



# విద్యార్థులు స్వయం ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి -డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం




నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . (నంది పత్రిక ): నంద్యాల నెరవాడలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంత్రెప్రెన్యూర్షిప్ థ్రూగ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అనే అంశంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా పరిశ్రమల శాఖ ముఖ్య అధికారి సి.హెచ్. చంద్రశేఖర్ రావు ముఖ్య వక్తగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి స్వయం ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.అనంతరం ముఖ్య వక్త చంద్రశేఖర్ రావు విద్యార్థులను ఉద్దేశించి చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యత, పరిశ్రమల రకాలు, పరిశ్రమలను ఎలా స్థాపించాలి, సరైన పరిశ్రమను ఎలా ఎంపిక చేసుకోవాలి, అవసరమైన వనరులను ఎలా సమకూర్చుకోవాలి, అలాగే ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీలు, బ్యాంకు రుణాలను ఎలా పొందాలి అనే అంశాలపై సమగ్రంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చాప్టర్ కోఆర్డినేటర్లు డా. వీరేష్, రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు.

# మహిళల భద్రత కు పటిష్ట చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు.

కర్నూలు నంది పత్రిక.... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు , సచివాలయ మహిళా పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించారు. ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను , పాఠశాలలను, కళాశాలలను సందర్శించారు. మహిళల భద్రత , రక్షణ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్, సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు.ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు.



# జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బందిచే జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ.



కర్నూలు నంది పత్రిక...... జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ మాట్లాడుతూ...ఓటరే ప్రజాస్వామ్య శక్తి అని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమేనన్నారు.18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వినియోగం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మంచి సమాజ స్థాపనకు ఓటే కీలకమన్నారు.ఈ క్రింది విధంగా ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.భారతదేశ పౌరుడినైన నేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛాయిత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతానని మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను" ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, సివిల్, ఎఆర్, జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టిరియల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జనవరి 25 వ తేదీ న నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**17 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ) ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల కు రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియం లో నంద్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన నెంబర్ 9010451585.

# నంద్యాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పేద విద్యార్థులకు స్కూల్ కిట్లు, పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారి 43వ జన్మదిన వేడుకలు నంద్యాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. నారా లోకేష్ గారి పుట్టినరోజును పురస్కరించుకుని, సామాజిక సేవా దృక్పథంతో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు మరియు స్కూల్ కిట్లను మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం, యువత భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ గారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుపై లోకేష్ గారికి ఉన్న మక్కువను దృష్టిలో ఉంచుకుని, వారి పుట్టినరోజున పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో లోకేష్ గారు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యాన్ని సాధించగలము సుభాష్ చంద్రబోస్

**శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజీలో సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు**



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ). శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజీలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ రామకృష్ణ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ చిత్రపటానికి పూలమాల పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డా. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ దేశభక్తి, త్యాగం, ధైర్యసాహసాలు భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. "నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే ఆయన నినాదం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. విద్యార్థులు నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో, దేశ సేవ భావంతో ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద భారతీయ యువతకు ఆధ్యాత్మిక స్ఫూర్తి ప్రదాత అయితే సుభాష్ చంద్రబోస్ యువతకు సంకల్ప పోరాట పటిమ స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. యువత లక్ష్యసాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా సుభాష్ చంద్రబోస్ వంటి వారు ఎలాంటి ధైర్య సాహసాలను ప్రదర్శించాలో గమనించాలని ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.ఎస్. ప్రగతి మాట్లాడుతూ, సుభాష్ చంద్ర బోస్ నాయకత్వ లక్షణాలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ లలితా సరస్వతి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్రను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను విద్యార్థులు జీవితంలో అమలు చేయాలని సూచించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపక బృందం మొత్తం పాల్గొని నేతాజీకి నివాళులు అర్పించారు. విద్యార్థులచే నిర్వహించిన ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ జయంతి వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలి



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక......**జిల్లాలో పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తో ఎంఓయూ కుదుర్చుకున్న పరిశ్రమలు అన్నీ కూడా ఫిబ్రవరి మొదటి వారంలో భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఐఐసి జెడ్ ఎం ను ఆదేశించారు.. ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకి త్వరితగతిన రుణాలు మంజూరు చేసి గ్రౌండింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇంచార్జి ఎల్డీఎం ను ఆదేశించారు. పీఎంఈజిపి కింద ఎక్కువ మందికి లబ్ది కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయించడంతో పాటు పాడి పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా పీఎంఈజీపి కింద డైరీ ఫామ్‌లకు రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఇంచార్జి ఎల్డీఎం ను ఆదేశించారు..

**రూ కోటి 34 లక్షల 72 వేల రూపాయల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం** పరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 19 క్లెయిమ్ లకు రూ.కోటి 34 లక్షల 72 వేల రూపాయలకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 19 క్లెయిమ్స్ కు రూ. రూ.కోటి 34 లక్షల 72 వేల రూపాయలు పారిశ్రామిక ప్రోత్సాహకాల కింద ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా ఎస్సీ లకు 18 మందికి, ఎస్టీ లో ఒకరికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పరిశ్రమల శాఖ ఇంచార్జి జిఎం జవహర్ బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్ , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## మంత్రాలయం లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మంత్రాలయం , జనవరి 23,:-** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర విద్యా , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు తో ఎంపిటిసి బోయ వెంకటేష్ , టీడీపీ మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర కూడలిలో కేక్ కట్ చేసి , ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి , హైస్కూలు చైర్మన్ మద్రి నరసింహులు , క్లస్టర్ ఇన్చార్జ్ పవన్ కుమార్ , మాజీ ఎంపిటిసి బావిగడ్డ రాగన్న , డిసి5 ఎల్లెల్సీ చైర్మన్ సూగురు నరసింహ , టీడీపీ నాయకులు మంగలి మల్లికార్జున , మద్రి శివ కుమార్ , డేవిడ్ , రమేష్ , తదితరులు ఉన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు...వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన ఎంపీ నాగరాజు, లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం ఎంపీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఎంపీ రక్తదానం చేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి లోకేష్ తీవ్రంగా కృషి చేసారన్నారు..లోకేష్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని, రానున్న రోజుల్లో లోకేష్ సీ.ఎం అవుతారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, ఉదయ్ కుమార్ , టీడీపీ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఈ- నారీ, సిఆర్పిలతో సంఘాలలో పారదర్శకత

**జూపాడుబంగ్లా జనవరి: 23: (నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఈ-నారీ సీఆర్పీలతో వెలుగు మహిళా సంఘాలలో జవాబుదారీతనం, పారదర్శకత ఏర్పడుతుందని ఏపిఎం. అంబమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల మహిళా సమైక్య కార్యాలయంలో ఈ-నారి -పిఆర్పిల పని విధానం పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంఘం సభ్యురాలు నెలవారి లెక్కలు మన డబ్బులు- మన లెక్కలు మొబైల్ యాప్ లో సభ్యులు చూసుకునే విధంగా రూపొందించాలని తెలిపారు. ఎంపికైన పిఆర్పీలో ఒకరు వ్యవసాయ జీవనోపాదులపై, మరొకరు వ్యవసాయతల జీవనోపాదులపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి 10 సంఘాలకు ఒక ఈనారి పిఆర్పిని నియమిస్తున్నట్లు తెలిపారు. 25 సంఘాలు దాటిన వివోఏ లతో ఇద్దరు ఈనారీలను జీవనోపాదులకు నియమిస్తామని వివరించారు. వారికి కేటాయించిన సంఘాల మీటింగ్లకు హాజరు అవ్వడం, సంఘాల పుస్తకాలు రాయడం, అలాగే సంఘం సమావేశాల్లో ఆర్థిక లావాదేవీలు అనుబంధం 2ను రాసి వివో ఏ లకు సమర్పించి వారి చేత లైవ్ మీటింగ్స్ డేటా అప్డేట్ చేయించాలి. అలాగే ప్రతి సంఘం సభ్యురాలికి వారి నెలవారి లెక్కలు మన డబ్బులు మన లెక్కలు మొబైల్ యాప్ లో సభ్యులు చూసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు, గ్రామైక సంఘం లీడర్లు, సి ఆర్ పి లు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఓటు విలువైనదే..

### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్




**కర్నూలు నంది పత్రిక....** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఒక్క ఓటుతోనే ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపొందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ప్రతి ఓటరు బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులచే కమిషనర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాక బాధ్యత సైతం అని, మతం, కులం, భాష, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నైతికంగా ఓటు వేయడం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని తెలిపారు. ఈ ఏడాది "నా భారత్, నా ఓటు" అనే నినాదంతో అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకుని, ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు, సిబ్బంది షబానా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమము




**కర్నూలు నంది పత్రిక......** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు 19-01-2026 నుండి 23-01-2026 వరకు కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి కార్యాలయ భవనం లో జరిగిన శిక్షణ కార్యక్రమము ముగింపు కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ హాజరయ్యారు . ఈ సంధర్భంగా ఒకటవ అదనపు జిల్లా జడ్జి మాట్లడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ప్రవేశ పెట్టాలని తీర్మానించింది అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి 24 వరకు (భావన & మధ్యవర్తిత్వం యొక్క సాంకేతికతలు) మధ్యవర్తిత్వంలను యే విధంగా చేయాలి అని న్యాయవాదులకు అవగాహన కల్పించా మన్నారు. చెన్నై నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది శశి దేవి మరియు రత్నతార న్యాయమధ్యవర్తిత్యం పై వాదులకు శిక్షణ ఇచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గంగా సివిల్ ప్రొసీజర్ కోడ్ లోని సెక్షన్ 89 క్రింద పరిగణించేదే మధ్యవర్తిత్వం అని తెలిపారు. దీనివల్ల కోర్ట్ లో కేసులు విచారణ వరకు వెళ్లకుండా పరిష్కరించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు, సామాజిక సేవ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## స్పెల్ బి పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 23:** బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న బండపల్లి అర్చన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 22న కడపలో జరిగిన జోనల్ లెవెల్ స్పెల్ బి కాంపిటీషన్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సంపాదించింది. ఈనెల 31వ తేదీన విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో అర్చన పాల్గొననున్నది. స్పెల్ బి పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బండపల్లి అర్చనను ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ తో పాటు కళాశాల సిబ్బంది అభినందించారు.

## సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 23:** గిరిజన ప్రాంతాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పీవీపీ వెంకటప్ప పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు కొత్తపల్లె బండి ఆత్మకూరు మండలాలకు చెందిన గిరిపుత్రులతో వెలుగోడులో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడీఏ అధికారి వెంకట శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ, చెంచుగూడెంలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి వచ్చినప్పుడు వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బండి ఆత్మకూరు మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తెచ్చారు. ఈర్నపాడు గ్రామంలోని నాయుని చెరువు ప్రాంతంలో ఉన్న గిరిజనులు తమ సమస్యలను ఏకరు పెట్టారు. తమ ప్రాంతంలో సిమెంటు రోడ్డు లేవని మంచినీటి సౌకర్యం కూడా లేదని ఫిర్యాదు చేశారు. చిన్నదేవరాపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపు రెడ్డి కుంట చెంచులు కూడా తమ సమస్యలను కమిషన్ సభ్యుడితో చెప్పుకున్నారు. తమ పొలాలకు సంబంధించి బోర్లను మంజూరు చేయవలసిందిగా అభ్యర్థించారు కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్లు కూడా లేవని వాటిని కూడా మంజూరు చేయించాలని కోరారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప వెంటనే స్పందించారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులంతా పది రోజులకు ఒకసారి గిరిజన ప్రాంతాలను సందర్శించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కొత్తపల్లి వెలుగోడు బండి ఆత్మకూరు మండలాలకు చెందిన వైద్యాధికారులు డిప్యూటీ ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**ఈ నెల 25 వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్ల దినోత్సవం నిర్వహణ లో భాగంగా జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం "నా భారతదేశం, నా ఓటు" అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతోందన్నారు. జనవరి 25 వ తేదీన కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లను, కొత్త ఓటర్లను సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిజ్ఞ చేసిన విధంగా భారతదేశ పౌరులుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవిస్తూ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర విద్య , ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మంత్రాలయం , జనవరి 23,:-** మండల కేంద్రమైన మంత్రాలయంలో కర్నూలు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి అధ్వర్యంలో టీడీపీ నాయకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పన్నగా వసతి గృహం నుంచి టీడీపీ నాయకులు , కార్యకర్తలతో కలిసి రాఘవేంద్రస్వామి మఠానికి చేరుకొని అక్కడ నారికేళిలు కొట్టారు. అనంతరం రాఘవేంద్రస్వామి మఠం ముఖద్వారం ముందు బాణ సంచా కాలుస్తూ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత కోసం ఆలోచన చేసి,మేగా డియస్సి, పోలీసులు ఉద్యోగాలు తోపాటు అనేక పరిశ్రమలు తెచ్చిన లీడర్ నారా లోకేష్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, సీనియర్ నాయకులు హండే హనుమంతు ,బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి,విజయ రామిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నీలకంఠ రెడ్డి,వగరూరు అబ్దుల్,యోబు, బిసి సెల్ జనరల్ సెక్రటరీ వట్టేప్ప నరసింహులు, వార్డ నెంబర్ చిన్నభీమ , సున్నం రామకృష్ణ, చిన్నసుంకప్ప , సాయి కూమార్,లక్ష్మారి రామయ్య తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పిల్లలకు మెరుగైన సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , నంది పత్రిక.....అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో కర్నూలు డివిజన్ కు సంబంధించిన కోడుమూరు, వెల్దుర్తి, కర్నూలు ప్రాజెక్ట్ లకు సంబంధించిన మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశంలో సిడిపిఓ లు, సూపర్వైజర్ లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అలాగే ఆ పిల్లలు ఇంటి దగ్గర కూడా మంచి పౌష్టికాహారం తీసుకునేలాగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అపుడే పిల్లలు ఆరోగ్యంగా, రక్తహీనత లేకుండా, వయసుకు తగ్గ బరువుతో చురుకు గా ఉంటారని తెలిపారు. పిల్లలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని, పరిశుభ్రమైన టాయిలెట్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలను పెంచి, వాటిని పిల్లలకి ఇచ్చే ఆహారంలో వాడాలని సూచించారు. పిల్లల ఎత్తు, బరువు లను పర్యవేక్షిస్తూ, ఖచ్చితత్వం తో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రీ స్కూల్ విద్య లో భాగంగా పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు అక్షరాలు,పదాలు, అంకెలు నేర్పించాలని, వారికి కథలు చెప్పి వాటి సారాంశాన్ని వివరించాలని సూచించారు. ఐదు సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మెదడు పూర్తిగా అభివృద్ధి చెంది, జ్ఞాపక శక్తి పెంపొందించుకుంటారని, ఆ వయసులోనే వారికి భాషలను అర్థం చేసుకునే శక్తిని కలిగి ఉంటారని, అందువల్ల ఈ వయసులోనే వారి విద్యకు గట్టి పునాది వేయాలని సూచించారు. ప్రీ స్కూల్ విద్య కు సంబంధించి మంచి వీడియో లను తయారు చేయాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలను నిర్దేశించిన సమయానికి తెరవాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ పిల్లలను స్వంత పిల్లల్లా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. టేక్ హోమ్ రేషన్ తీసుకునేటప్పుడు ఎక్స్పైరీ డేట్ ను పరిశీలించుకోవాలని, ఎక్స్పైరీ డేట్ దాటినవి తీసుకోరాదని, అలాంటివి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఇవ్వకూడదని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అంగన్వాడీ ద్వారా అందే సేవలపై గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లిదండ్రుల నుండి మంచి ఫీడ్ బ్యాక్ రావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి విజయ, సిడిపివోలు అనురాధ, విజయ లక్ష్మి, కోఆర్డినేటర్ బాలు, సూపర్వైజర్లు , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

## ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ & సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బందితో కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల్లో బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా అధికారులు మరియు ఇతర ఉద్యోగులు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికల కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, డా. లక్ష్మీబాయి, ,డా. పద్మా, డిప్యూటీ , డా.పద్మా, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్,మల్లేశ్వరమ్మ,, శ్రీనివాసులు, అకౌంటెంట్, లతీఫ్ బెగ్, ఆసుపత్రి సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డా. సాయి సుధీర్ నిబద్ధత కార్యదక్షతకు గుర్తింపే యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవి...

## అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ... డా. సాయి సుధీర్ కు ఘనమైన సన్మానం,వీడ్కోలు..

కర్నూలు నంది పత్రిక.....ఫోరెన్సిక్ మెడిసిన్,ట్యాక్సీకాలజీ విభాగాదిపతి, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ పనిలో నిబద్ధత మరియు వారి కార్యదక్షతకు గుర్తింపుగానే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవి అయిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్టర్ గా అవకాశం లభించిందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు. శుక్రవారం కర్నూల్ మెడికల్ కాలేజీ అందలి కౌన్సిల్ హాల్ యందు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్టర్ గా నియమితులైన డాక్టర్ సాయి సుధీర్ కి కాలేజీ తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డాక్టర్ సాయి సుధీర్ కాలేజీలో వైస్ ప్రిన్సిపల్ గా కూడా తనకు ఎంతో సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాపు ఖ్యాతి నిలబెట్టారని కొనియాడారు. రాష్ట్రస్థాయిలో రిజిస్టర్ గా కూడా తప్పకుండా మంచిగా రాణిస్తారని అభినందించారు. ఏడిఎంఈ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలమున సృష్టించిన చిన్నటేకూరు బస్ దుర్ఘటనలో డాక్టర్ సాయి సుధీర్ వారి విభాగం అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని సుధీర్ యూనివర్సిటీ రిజిస్టర్ గా తప్పకుండా మంచి పేరు తెచ్చుకుంటారు అని కర్నూల్ మెడికల్ కాలేజీకి హాస్పిటల్ కు పూర్తి సహకారం అందించాలని కోరారు. సన్మాన గ్రహీత డాక్టర్ సాయి సుధీర్ మాట్లాడుతూ రిజిస్ట్రార్ గా పదవి బాధ్యతను మరింతగా పెంచిందని కర్నూల్ మెడికల్ కాలేజీ తనకు జన్మస్థానం లాంటిదని తన కుటుంబములో అనేకమంది ఇదే కాలేజీలో చదివారని తాను ఇక్కడే చదివానని సహచర కొలీగ్స్ తో కూడా ఎమోషనల్ బాండింగ్ ఉందని అది ఎప్పటికీ మరువలేనని అన్నారు. రిజిస్టర్ గా యూనివర్సిటీ పేరును నిలబెడతానని ఎట్టి పరిస్థితుల్లో చెడ్డ పేరుని తేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఐ హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్, కమ్యూనిటీ మెడిషన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద, వివిధ విభాగాల విభాధిపతులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ రేవతి, డాక్టర్ రాజేష్, డాక్టర్ బాలిస్వరి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ కిరణ్మయి,డా. సుధీర్, డాక్టర్ మోహన్ రెడ్డి, డా. రామకృష్ణ నాయక్, డాక్టర్ అనంత్, డాక్టర్ ముత్యశ్రీ, డాక్టర్ రామ్ బాలాజీ నాయక్ డాక్టర్ ఎస్ లక్ష్మి, ఏపీ జిడిఏ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం.....



నంది పత్రిక గడివేముల గడివేముల మండల కేంద్రమైన గడివేములలో శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు చదువుల తల్లి శ్రీ సరస్వతీదేవి జన్మదిన సందర్భంగా శ్రీ సరస్వతి దేవి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు పూలమాలవేసి వసంత పంచమి సందర్భంగా భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సరస్వతీ దేవి కు అభిషేకం, అర్చన, విశేష అలంకరణ పూజలు చేయించి, చిన్నారులకు శ్రీ సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటం ముందు మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలకు ఇతర గ్రామాల నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు చదువుల తల్లి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు జరిపించి, శ్రీ సరస్వతీ దేవి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు..





నంది పత్రిక / చాగలమర్రి న్యూస్ ; ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో వసంత పంచమి పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో సరస్వతి హోమం ప్రతాప్ శర్మ ఆధ్వర్యములో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ హోమ యాగంలో ఎస్బిఐ సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్ ధర్మపత్ని దివ్యశ్రీ , మల్లిఖార్జున గుప్త ధర్మపత్ని శివాని , మధుసూదన్ రెడ్డి ధర్మపత్ని శోభారాణి పాల్గొన్నారు. శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలల్లోని ఆచార్యులు, మాతాజీలు, పాలకమండలి సభ్యులు, సిబ్బంది కార్యక్రమాల్లో పాలు పంచుకొన్నారు. సరస్వతీ దేవికి విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పవిత్ర మాఘ మాసంలోని వసంత పంచమి శుభ సమయంలో అక్షరాలను అర్చిస్తుంటే చక్కటి విద్య అందుతుందని భావన. అందుచేత చాగలమర్రి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి శ్రీ భారతి విద్యామందిరం పాఠశాలలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షుడు మేడా ప్రభాకర్ , కార్యదర్శి ఆర్ సి సుబ్బారావు గుప్త , సహా కార్యదర్శి సుంకు రాజేష్ , యం.ఈ. ఓ అనురాధ , ప్రధానాచార్యులు ప్రసాద్ రావు , ఆచార్య బృందం , మాతాజీలు , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.



రుద్రవరం ప్రతినిధి జనవరి 23 (నంది పత్రిక): నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి పురస్కరించుకొని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల చేత సుభాష్ చంద్రబోస్ కి జై భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలు చేయించారు. హెడ్మాస్టర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడినటువంటి ముఖ్య నాయకుడని, ఆజాద్ హిందూ ఫౌజ్ నేత జైహింద్ స్ఫూర్తి దాత సుభాష్ చంద్రబోస్ అని, స్వతంత్ర భారతం మన స్వప్నంగా బలంగా నమ్మి ప్రతి భారతీయుడు ఒక సైనికుడిగా మారి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించాలని నాకు మీ రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని అందిస్తానని పిలుపునిచ్చి ఆ దిశగా భారత సైన్యాన్ని తయారు చేసుకొని బ్రిటిష్ వారిని వణుకు పుట్టించి మన దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చి బ్రిటిష్ వారిని గడగడలాడించి స్వాతంత్ర పోరాటంలో ఒక కీలక ఘట్టంగా మారి మన స్వేచ్ఛను మనమే తీసుకోవాలని దేశభక్తి రగిలించి పరాక్రమ ధైర్యం సంకల్పం దేశభక్తి నిలువెత్తు రూపం సుభాష్ చంద్రబోస్ వారి జీవిత చరిత్ర నేటి విద్యార్థులకు ఆదర్శం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హుసేని, మహాలక్ష్మి, ఖైరుని సాబేగం, బిందు, షబానా, విజయలక్ష్మి, భాగ్యశ్రీ, విజయ మాధవి, శ్రావణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జూమ్ స్టూడియో అధినేత అల్లా బకాష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.




నంద్యాల జనవరి 22 నంది పత్రిక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో గురువారం (22-01-2026) జూమ్ స్టూడియో అధినేత అల్లా బకాష్ పుట్టినరోజు సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అతని అభిమానులు, స్నేహితులు పూలదండతో సత్కరించి ప్రత్యేకంగా బాస్ అనే పేరు తో తయారు చేసిన కేక్‌ను కలిసి కట్ చేశారు ఈ కార్యక్రమంలో జూమ్ స్టూడియో సిబ్బంది, అతని కుటుంబ సభ్యులు, అభిమానులు ఉన్నారు. వేదికపై జన్మదిన శుభాకాంక్షలతో కూడిన హర్షోద్రేక వాతావరణం ఏర్పడింది. అనంతరం హైదరాబాద్‌లోని శ్రీ మాత వృద్ధాశ్రమంలో 60 మంది వృద్ధులకు ఉచిత భోజన విరాళం జరిగింది. అయితే ఆ రోజు వేడుకల్లో పాల్గొనలేని ఆయన మేనల్లుడు 'కలాం' అనే యువకుడు, తన అభిమానంతో హైదరాబాద్‌లోని శ్రీ మాత వృద్ధాశ్రమంలో 60 మంది వృద్ధులకు అల్లా బకాష్ గారి పేరుమీద ఉచిత భోజనం విరాళం అందజేశాడు. ఈ అన్నదాన కార్యక్రమం 2026 జనవరి 22న ఘనంగా నిర్వహించారు. వృద్ధులు ఈ సేవను అందుకుని కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధాశ్రమం సిబ్బంది అల్లా బకాష్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, "మా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉంటాయి" అని ఆకాంక్షించారు. ఈ పుట్టినరోజు వేడుకలు, అనంతరం నిర్వహించిన సేవారంగ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానికులు, అభిమానులు ఈ సేవాభావాన్ని ప్రశంసిస్తూ అతనికి అభినందనలు తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు..



కర్నూలు నంది పత్రిక ..... ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో వసంత పంచమి పూజలు భక్తి , శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ ఆధ్వర్యములో అత్యంత వైభవంగా వసంత పంచమి నిర్వహించారు. శ్రీ చైతన్య పాఠశాలల్లో సరస్వతీ దేవికి విద్యార్థులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. పవిత్ర మాఘ మాసంలోని వసంత పంచమి శుభ సమయంలో అక్షరాలను అర్చిస్తుంటే చక్కటి విద్య అందుతుందని భావన. అందుచేత కర్నూలు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి శ్రీ చైతన్య స్కూలు లో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం శ్రీలక్ష్మి ,సౌజన్య , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పీక్లా తండా వనాలకుంటకు ఎస్సారెస్పీ జలాలు.

## ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ ఝూన్సీ నరేష్ నాయక్.

కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక):పీక్లా తండా అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. పిక్లా తండా గ్రామ సర్పంచ్ ఝూన్సీ నరేశ్ నాయక్ చొరవతో ఎస్సారెస్పీ కాలువ జలాలు వనాలకుంట వరకు చేరాయి. గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన కాలువలను స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, నీటి ప్రవాహం సజావుగా సాగేలా పిచ్చి మొక్కలు తొలగించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ను అభినందించారు. వ్యవసాయానికి తగినంత నీరు అందడం వల్ల పంటలకు మేలు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.



గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న సర్పంచ్ ఝూన్సీ నరేశ్ నాయక్ చర్యలు ఇతర గ్రామాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు.

# జనగామలో మంత్రి సీతక్క పర్యటనలో ఉద్రిక్తత

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జనగామ పర్యటనలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సీతక్క, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుల మధ్య మాటల యుద్ధం జరిగింది.

పెంబర్తి క్రాస్ వద్ద చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం సీతక్క, పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ , శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వినూత్నంగా వసంత పంచమి వేడుకలు







నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ) శ్రీ సంకల్ప్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ , శ్రీ శాంతినికేతన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు సంప్రదాయం, సంస్కృతి, ఆధునిక సాంకేతికత సమ్మేళనంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రవేశ ద్వారం నుంచే ప్రత్యేకంగా మూడు వృత్తాకార అలంకరణలు ఏర్పాటు చేశారు. మొదటి వృత్తంలో "అమ్మ", రెండవ వృత్తంలో "నాన్న", మూడవ వృత్తంలో "ఇల్లు" అని రాసి, పిల్లల జీవితంలో కుటుంబ ప్రాధాన్యతను ప్రతీకాత్మకంగా చూపించారు. అనంతరం, సీతాకోకచిలుక (బటర్‌ఫ్లై) ఆకృతిలో పాఠశాల పేరును ఏర్పాటు చేయడం ద్వారా, శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్‌లో చదువుకుంటూ పిల్లలు సీతాకోకచిలుకలా రెక్కలు విప్పి ఎగిరే అందమైన భవిష్యత్తును పొందాలన్న సందేశాన్ని తెలియజేశారు.బటర్‌ఫ్లై థీమ్‌తో రూపొందించిన సెల్ఫీ బోర్డ్ విద్యార్థులు, తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకుంది. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం పూజారులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుధాకర్ శ్రీమతి రమ్య రెడ్డి పాల్గొని చిన్నారులకు తొలి అక్షరాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. చిన్నారుల నృత్యాలు, పాటలు, ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో చైర్మన్ శ సుధాకర్ గ మాట్లాడుతూ, విద్యతో పాటు విలువలు, సృజనాత్మకత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పిల్లలకు ఎంత అవసరమో వివరించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకలో మరో వినూత్న అంశంగా, తల్లిదండ్రులకు 1 నుంచి 30 వరకు నంబర్లు ఇచ్చి తమ పిల్లల కోసం ఒక నంబర్‌ను ఎంచుకునే అవకాశం కల్పించారు. ఆ నంబర్ ఆధారంగా పిల్లల భవిష్యత్తు వృత్తి అంచనాను వెల్లడించారు. అనంతరం, ఏఐ (ూ×) సాంకేతికత సహాయంతో, ఆ వృత్తికి అనుగుణంగా పిల్లల ఫోటోలను తక్షణమే రూపొందించి చూపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ప్రత్యేక కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థుల్లో అపారమైన ఆనందం, ఉత్సాహాన్ని నింపింది. సంప్రదాయాలతో పాటు ఆధునికతను సమన్వయం చేస్తూ విద్యాబోధన అందించడమే శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లక్ష్యమని ఈ వసంత పంచమి వేడుక మరోసారి నిరూపించింది.



## స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

-బుడగ జంగాల అణగారిన పిల్లలకు భోజనం ఏర్పాటు



నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లో స్టార్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాసియా విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ యందు ఎరుకల రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాస్టర్ అందనం సుధాకర్ చేత ప్రార్థన చేయించి పిల్లల చేత కేకు,అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏకైక కుమారుడు నారా లోకేష్ మరెన్నో జన్మదినం వేడుకలు జరుపుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకుడు, స్వర్ణాంధ్ర స్థాపనకు కృషి చేస్తున్న నాయకుడు నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎరుకల రాజేశ్వరమ్మ మంచి బిర్యానీ, ఇద్దరూ అనాథ పిల్లల చేత కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, టీచర్లు పి.లక్ష్మీదేవి, సౌజన్య, కమలాభి, మమత తదితరులు పాల్గొన్నారు.



## కశెట్టి సుబ్బమ్మ బాలాజీ మర్చంట్ దేవాలయంలో అక్షరాభ్యాసం



నంద్యాల ప్రతినిధి. జనవరి 23 . (నంది పత్రిక ): కశెట్టి సుబ్బమ్మ మరియు బాలాజీ మర్చంట్స్ కమిటీ దేవాలయంలో మొట్టమొదటిసారిగా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్ తెలిపారు.ఆలయ అర్చకులు ఈశ్వర నిఖిలేష్ శర్మ అర్చకత్వంలో 30 మంది చిన్నారుల చేత అక్షరాభ్యాస కార్యక్రమము చేయించారు .వాసవి వనితా ప్రకృతి క్లబ్. సహకారం అధ్యక్షులు సుష్మ కార్యదర్శి ప్రసన్నలక్ష్మి కోశాధికారి గౌరీ గవర్నర్ లింగం నాగ శైలజ రీజనల్ చైర్ పర్సన్ శ్రీ లక్ష్మీ దేవస్థానం ఉపాధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్,దేసు చరణ్ దాస్ గుప్తా ప్రధాన కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ సహాయక కార్యదర్శి నల్లగట్ల నరసింహా రావు కమిటీ సభ్యులు కూరాకు కృష్ణమూర్తి,తేజ తదితరులు పాల్గొనడం అయినది.పిల్లలకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించి పలకలు, బలపాలు ప్రసాద వితరణ చేయడమైనది.



## శెట్టి విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన బలిజ సంఘీయులు



రుద్రవరం ప్రతినిధి జనవరి 23 (నంది పత్రిక): రుద్రవరం మండలం, ఆలమూరు గ్రామములో అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవం సందర్భంగా శుక్రవారం అహోబిలం కాపు, బలిజ కులస్తుల పాత అన్నసత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ని ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ సంఘీయులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీగారి నరసింహులు, సిద్ధి సత్యం, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, జింక వెంకటస్వామి, మైలేరి మల్లయ్య, నీలి రామారావు, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, డీలర్ మునయ్య, మర్రిపల్లె కృష్ణ, రామస్వామి, బావికాడి గుర్రప్ప, ప్రసాద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నంది పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాగలాపురం ఎస్సై అనిల్ కుమార్, టిడిపి లీడర్ జనార్ధన్



కర్నూలు నంది పత్రిక.... ప్రజా ఆదరణలో నంది పత్రిక శీరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. నంది పత్రిక దినదిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. నంది పత్రికలో ఎప్పటికప్పుడు న్యూస్ ప్రజలలోని సమస్యలను బయటకు తీసి వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసే విధంగా చేస్తుందని వారు అన్నారు. అనంతరం నూతన క్యాలెండర్లు వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యూరో ఇన్చార్జి మధు , ఏపీటీఎస్ న్యూస్ ఎండి మహమ్మద్, ఏ గోకులపాడు టిడిపి లీడర్ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మిథున్ రెడ్డి ఈడీ విచారణ...

ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటాం - టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని జీవి మాల్ పక్కన గల కార్పెంటర్ షాపులో నిన్న అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదం అత్యంత దురదృష్టకరమని నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రమాద స్థలాన్ని సందర్శించి, కాలిబూడిదైన షాపును పరిశీలించారు. బాధితులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో షాపులోని విలువైన కలప, ఫర్నీచర్ మరియు యంత్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీనివల్ల సదరు కార్మికుడు తన జీవనోపాధిని కోల్పోవడం బాధాకరమన్నారు . అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడినికి అండగా ఉంటామన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు బాధితులు పాల్గొన్నారు.



## మహిళల భద్రత కు పటిష్ట చర్యలు.




కర్నూలు నంది పత్రిక..... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ , ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమము నిర్వహించారు. మరియు ఈగల్ బృందంతో కలిసి కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .మహిళలపై జరిగే అఘాయిత్యాలు మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ 1972కి సమాచారమివ్వాలని సూచించారు.మత్తు పదార్థాల వల్ల వచ్చే నష్టాలు వాటి నుంచి ఏ విధంగా బయటపడాలి అనే కరపత్రములతో విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు కర్నూల్ 4 పట్టణ సిబ్బంది స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కల్గించవద్దు మంత్రాలయం సిఐ రామాంజులు



మంత్రాలయం , జనవరి 23, మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కల్గించవద్దని మంత్రాలయం సిఐ రామాంజులు అన్నారు. శుక్రవారం మంత్రాలయం లోని పోలీసు స్టేషన్ లో ప్రవేయిట్ వసతి గృహంలో పని చేసే రూం బాయ్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాఘవేంద్ర కూడలి , ఎంటిఆర్ సర్కిల్ దగ్గర భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా వారి వెంట పడుతూ రూమ్ లు కావాలా అని ఇబ్బందులు పెట్ట కూడదని, అలాగే లాడ్జ్ రూమ్ ల కోసం వచ్చినప్పుడు వారి యొక్క పూర్తి వివరాలు, గుర్తింపు కార్డ్ లు సేకరించుకున్న తర్వాతే రూము లు ఇవ్వాలన్నారు. అదే విధంగా లాడ్జ్ రూములను నిర్ణీత ధరకే ఇవ్వాలని,అధిక ధరలకు ఇవ్వకూడదని, లాడ్జ్ లలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే లాడ్జ్ యాజమాన్యం వారే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ , జిరాక్స్ , స్కానర్ మీషన్లు అందజేత



మంత్రాలయం, జనవరి 23, మండల కేంద్రమైన మంత్రాలయం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆడిట్ శంకర్ , టీచర్ మాబు, నరసింహ మూర్తి , గురునాథ్ రెడ్డి , వెంకటేష్ , బసప్ప లు రూ. 18వేలు విలువ చేసే ప్రింటర్ , జిరాక్స్ స్కానర్ మీషన్లు శుక్రవారం పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు విఠోభరావు కు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 11న పాఠశాలలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని , అందులో భాగంగా మా వంతు పాఠశాల చిన్న సహాయం చేయాలని తోటి మిత్రులు చెప్పడం పాఠశాల కు ప్రింటర్ , జిరాక్స్ స్కానర్ మీషన్లు అందిచడం జరిగిందన్నారు. మీషన్లు ఉపాధ్యాయులు , విద్యార్థులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

# విజయ పాల డైరీ డైరెక్టర్ల ఎన్నికలు మరోసారి వాయిదా..

**వాయిదా పడిన నామినేషన్ల ప్రక్రియ ఎన్నికల ప్రక్రియ అనుమానమే... నంద్యాల విజయ పాలడైరీ వద్ద భారీ పోలీస్ బందోబస్త్... నామినేషన్ వేసేందుకు వెళుతున్న గంగుల ప్రమీలను అడ్డుకున్న పోలీసులు... ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన డైరీ ఎం డి ప్రదీప్ కుమార్.. వచ్చే నెలలో నామినేషన్ ప్రక్రియకు అవకాశం డెయిరీ ఎండి మ్యాక్స్ చట్టం ప్రకారం న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం.. మీడియా లేకపోతే విజయ డెయిరీ మూతపడేదని ఎండి సంచలన వ్యాఖ్య..!!**

నంద్యాల బ్యూరో, జనవరి23(నంది పత్రిక):- నంద్యాల విజయ పాల డైరీ లో మూడు డైరెక్టర్ పోస్టులకు జరుగనున్న ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిన విజయ పాలడైరీ పాలక వర్గం ముగియడంతో ఎన్నికలు అనివార్యం అయ్యాయి. పాల డైరీ పాలక వర్గం లో 15 మంది డైరెక్టర్లు ఉండగా ప్రతి ఏటా రోటేషన్ పద్దతిలో ముగ్గురు డైరెక్టర్ లు పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది.. అందులో భాగంగా మరో ముగ్గురు డైరెక్టర్ల పదవీ కాలం ఈ నెల 31 వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో 2025-26 పదవీ కాలానికి మూడు డైరెక్టర్ల పోస్టుల భర్తీకి ఎన్నికలు నిర్వహించడానికి ఈ నెల 19 వ తేదీన ఎన్నికల అధికారి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం నుండి డైరెక్టర్ల నియామకానికి నామినేషన్ల ప్రక్రియ కోసం విజయ పాల డైరీ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా విజయ పాలకేంద్రం నుండి ఆయలూరువరకు ఇటు నూనెపల్లి, చాబోలి రోడ్డు వద్ద భారీ గెడ్స్ ఏర్పాటు చేసి అటు ఇటు రెండంచల పద్దతిలో పోలీస్ బాదోబస్త్ ఏర్పాటు చేశారు అయితే హఠాత్ గా నామినేషన్ల ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఎం డి ప్రదీప్ కుమార్ మీడియా ముందు ప్రకటించారు. ఎందుకు వాయిదా వేస్తున్నారని మీడియా ప్రశ్నించగా ఎన్ని ఏర్పట్లు చేసుకున్నామని అయితే శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని, పోలీస్ అధికారులు సూచన మేరకు, రాతపూర్వకంగా పోలీస్ అధికారిలు పిర్యాదు మేరకు, నామినేషన్ ప్రక్రియ ఎన్నికలు నిర్వహణను వాయిదా వేస్తున్నామని ఆయన చెప్పారు.మళ్ళీ ఎన్నికలు జరిగేది మ్యాక్స్ చట్టం ప్రకారం న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎండీ ప్రదీప్ కుమార్ వెల్లడించారు.మీడియా లేకపోతే విజయ డెయిరీ మూతపడేదని ఎండి అన్నారు.నామినేషన్ల స్వీకరణ జరిగి ఉంటే అదే రోజు నామినేషన్ల పరిశీలన జరిగి, 24 వ తేదీన నామినేషన్ల ఉపసంహారణ జరిగి ఉండేది... ఒక్కో పోస్టుకు ఓకే నామినేష వచ్చింటే అదే రోజు ఎన్నికల అధికారి ఫలితాలు ప్రకటించేవారు.. కానీ అందుకు భిన్నంగా నంద్యాల విజయ పాలడైరిలో నడుస్తుంది.. ఆధిపత్య పోరుకు తెర లేచింది.. మామ అల్లుడు మధ్య పోరుగా మారబోతుంది.కాస్త అధికార కూటమి ప్రభుత్వంలోని మెజార్టీ ప్రజా ప్రతినిధులు తమకెందుకులే అన్నట్లు ఉన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాత్రం తన తమ్ముడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డిని చైర్మన్ పీఠం పై కూర్చోబెట్టడానికి తీవ్ర కృషి చేస్తున్నప్పటికి ఆమె పచ్చికలు డైరీలో పారడం లేదు..దీంతో వైసీపీ కి కలిసిస్తుంది.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటినుండి అఖిల ప్రియ విజయ పాల డైరీ పీఠం పైన తన తమ్ముడు భూమా విఖ్యత్ ను చైర్మన్ గా కూర్చోబెట్టడానికి ముమ్మర ప్రయత్నం చేస్తుండగా ఆ ప్రయత్నలకు ప్రస్తుత చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి అడ్డుకట్టు వేస్తూ వస్తున్నారు.ఏది ఏమైనా విజయ పాల డైరీ డైరెక్టర్ల ఎన్నికను టీడీపీ నేత భూమా విఖ్యత్ రెడ్డి,ప్రస్తుత చైర్మన్ వైసీపీ నేత ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి లు రెండు వర్గాలు ప్రతిష్టత్మాకంగా తీసుకున్నారు. ఎవ్వరి వ్యూహలతో వారు ఉన్నారు. ఇప్పటికే డైరెక్టర్ల ఎన్నిక రెండు సార్లు వాయిదా పడింది. మళ్ళీ ఇప్పుడు వాయిదా వేయడం పట్ల అభ్యర్థులలోను రైతుల్లోను తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

## గుర్తించిన అనధికార లేఅవుట్లు.

### మరియు రూల్స్ ప్రకారము వీటిని క్రమభద్దీకరించుటకు సిఫారసు.



బేతంచెర్ల జనవరి 23 ( నందిపత్రిక ). ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారం జి.ఓ.ఎం.ఎస్ నెంబరు :10 ఎంఎ& యుడి డిపార్ట్మెంట్ డేట్ 08/01/2020. నిబంధన (రూల్ నెంబర్) -8 వివరములు (కట్- ఆఫ్ డేట్) 30-6-2025 లోపు ఏర్పాటు చేసిన అర్బన్ లోకల్ బాడి పరిధిలోని క్రింద తెలుప బడిన బేతంచెర్ల నగర పంచాయితీ పరిధిలోని అనధికార లే అవుట్లను గుర్తించడం జరిగినది మరియు రూల్స్ ప్రకారము వీటిని క్రమబద్ధీకరించుటకు (రెగ్యులరైజ్ చేయుటకు) సిఫారాసు చేయడమైనదని బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు.లే అవుట్ల వివరములు.... సర్వే నంబర్లు(సీ. నం):186 పార్ట్ &189- మొత్తం విస్తీర్ణం - 1.99 ఎకరములు - ప్లాట్ల సంఖ్య -43..సర్వే నంబర్లు (సీ. నం):172/1,2,186/1ఎ, మొత్తం విస్తీర్ణం 6.28 ఎకరములు - ప్లాట్ల సంఖ్య :97. సర్వే నంబర్లు (సీ. నెం.):477 పార్ట్-మొత్తం విస్తీర్ణం 1.31 ఎకరములు - ప్లాట్ల సంఖ్య 56.పైన తెలుప బడిన సర్వే నెంబర్ల యందు గాని ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల బేతంచెర్ల నగర పాలక సంస్థ యందు 15 రోజుల లోపు లిఖిత పూర్వకంగా తెలియ వలసినదిగా కోరడమైనదని కమిషనర్ హరిప్రసాద్ తెలియ జేశారు.

## ప్రొద్దుటూరు ఫారెస్ట్ డివిజన్ పునఃస్థాపనకు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి హామీ



బద్వేల్, జనవరి 23 (నంది పత్రిక ):ప్రొద్దుటూరు అటవీ విభాగాన్ని కడప అటవీ డివిజన్‌లో విలీనం చేసిన నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అటవీ విభాగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా, కడప డివిజన్ నుంచి ప్రొద్దుటూరును విడదీసి పాత ప్రొద్దుటూరు అటవీ డివిజన్‌ను తిరిగి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం నాయకులు నేడు ప్రొద్దుటూరు శాసనసభ్యులు శ్రీ నంద్యాల వరదరాజులు రెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి స్పందిస్తూ, ప్రొద్దుటూరు అటవీ డివిజన్ పునఃస్థాపన అంశంపై తాము ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఉప ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయాన్ని వివరంగా చర్చిస్తానని, శాసనసభలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైతే ముఖ్యమంత్రిని కూడా కలిసి ప్రొద్దుటూరు అటవీ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే ఇచ్చిన హామీకి గాను అఖిల భారత మానవ హక్కుల సంఘం కార్యదర్శి శ్రీ ఫణిరావు , ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు యూనిట్ అటవీ సంఘం ఉపాధ్యక్షుడు కరుణాకర్, కార్యదర్శి జి.వి. రమణ, ఖజానాదారు పద్మనాభయ్య, సంఘటనా కార్యదర్శి సుంకయ్య, సంయుక్త కార్యదర్శి మునాఫ్, సీనియర్ అటవీ బీట్ అధికారులుగా సుబ్బారాయుడు, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి లో జరిగే బాలోత్సవాలను విజయవంతం చేయండి..

### తృతీయ నంది బాలోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ) నంద్యాల జిల్లాలో నంది బాలోత్సవాలు ఫిబ్రవరి 17,18 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ బాలోత్సవాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు డా. డి. క్రాంతి చైతన్య, కార్యనిర్వాహక అధ్యక్షులు డా. ఎం. శ్రీకాంత్, నంది బాలోత్సవాల ప్రధాన కార్యదర్శి ఎం. గురుస్వామిలు తెలిపారు. శుక్రవారం నంద్యాల న్యూక్లియస్ కాలేజ్ తృతీయ నంది బాలోత్సవాల బ్రోచర్లను నంది బాలోత్సవం ఆహ్వాన కమిటీ అధ్యక్షులు డాక్టర్.క్రాంతి చైతన్య కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎం గురుస్వామీ న్యూక్లియస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్. మురళీదర్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా అవిష్కరించారుఈ కార్యక్రమంలో నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ మౌలాలి, జిల్లా నాయకులు పి.వి.ప్రసాద్, పి.గోపాల్,రమణ,ఖాజా,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు



## దళితుల భూములను గోల్మాల్ చేస్తున్న రెవెన్యూ అధికారుల పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు




పోరుమామిళ్ల జనవరి 23 (నంది పత్రిక ): పోరుమామిళ్ల మండలం లోని రంగసముద్రం, పులివీడు, బొప్పాపురం,చెన్నారెడ్డిపేట, చిన్న ఎర్రసాల దళితులకు చెందిన భూములన్నియు రెవెన్యూ రికార్డులను తారుమారు చేస్తున్నారని. దళిత రైతులు చాలామంది వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగినది. కొంతమంది వీఆర్వోలు కేవలం దళితులకు చెందిన భూములను రికార్డులను తారుమారు చేసి మరొకరికి కట్టబెట్టుతున్నారని. భూములకు ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు దౌర్జన్యంగా భూములపై రాత్రికి రాత్రికి దున్ని దళితులు వేసుకున్న కంచెలను పీకిపడేస్తున్నారని. ఆవేదన చెందుతున్నారు చాలా కాలం నుండి కుటుంబ పెద్దలు చనిపోతే వారి పేరున ఉన్న భూమిని భార్యకు. మార్చుమని కొన్ని సంవత్సరాల నుండి తిరుగుతున్న అవి పట్టించుకోరు అక్రమంగా ఆన్లైన్ మాత్రం వెంటనే జరిగిపోతున్నాయని పేదలకు మాత్రం జరగడంలేదని.. వీటి పైన ఎన్నోసార్లు మండలం తాసిల్దార్ వారికి తెలిపిన ఫలితం లేదని నష్టపోయిన దళితులకు చెందిన వారు ఆవేదన చెందుతున్నారు. గతంలో రికార్డులలో లేకపోయినా ఈ గ్రామాలలో రికార్డులు ఉన్నట్లు రాయించి మా భూములను లాగేసుకుంటున్నారని గ్రీన్ ఫీల్డ్ హైవే కు దళితులకు చెందిన భూములు పోయిన వారికి నష్టపరిహారం రాదు. భూములు రోడ్డుకు పోకుపోయిన వారికి మాత్రం భారీగా నష్టపరిహారం వస్తుంది ఇది ఎక్కడి న్యాయం అని అడుగుతున్నారు లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసి నష్టపోయిన వారికి. కాకుండా భూమి లేని వారికి మాత్రం భారీగా డబ్బులు రాబడుతున్నారు.. జిల్లా కలెక్టర్ వీటిపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకొని పోరుమామిళ్ల మండలం లోని పైన తెలిపిన గ్రామాల్లోని దళితులకు న్యాయం చేయాలని తెలిపారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### బిసియన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్




చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జనవరి 23 : కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ( అటనామస్) ద్వితీయ సంవత్సర బీటెక్ మూడవ సెమిస్టర్, ఎంటెక్ ఎంబీఏ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్, కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్ సాగర్ రాజ్ జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపూర్ ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డాక్టర్ వి బి.చిత్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ భాస్కరన్, కళాశాల కంట్రోల్లో ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం సోమ సుందరం కలిసి శుక్రవారం పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీసీఎం విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ... కుప్పం ఇంజనీరింగ్ కళాశాల ( అటనమస్) సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ కళాశాలలోని వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు. పరీక్ష ఫలితాలు ద్వితీయ సంవత్సరం బీటెక్ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో జాహ్నవి పద్మప్రియ 92.53 శాతం మార్కులు సాధించి ప్రథమ స్థానం దక్కించుకున్నారు. అలాగే సంజన 90.36 శాతం మార్కులు స్థానంలో నిలిచారు. అనంతరం జాహ్నవి 89.64 శాతం, విజయ్ 89.64 శాతం, తృతీయ స్థానంలో విజయం సాధించారు. అలాగే ఎంటెక్ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ప్రకాష్ 91.5 శాతం మార్కులతో ప్రథమ స్థానం, దయాసాగర్ 90.25 శాతం మార్కులతో ద్వితీయ స్థానం, తిరుమల కొండ సురేష్ బాబు 90 స్థానం మార్కులతో తృతీయ స్థానంలో విజయం సాధించారు. అలాగే ఎంబీఏ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో నాగలక్ష్మి 88.89 శాతం మార్కులతో ప్రథమ స్థానం, హర్షిత 87.56 శాతం మార్కులతో ద్వితీయ స్థానం, సౌమ్యశ్రీ 87.44 శాతం మార్కులతో తృతీయ స్థానంలో విజయం సాధించారు. అత్యధిక శాతం విద్యార్థులు డిస్టెన్షన్, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను డీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ శాఖ రాజ్, విభాగాధిపతులు అభినందించారు.

## కడపలో వైభవంగా ప్రారంభమైన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తబ్లిగ్ ఏ ఇస్తేమా

### జుమ్మా ప్రార్థనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్

### ముఖ్య అతిథులుగా హాజరైన మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్





నంద్యాల సిటీ బ్యూరో జనవరి 23 ( నంది పత్రిక ). ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల స్థాయి మూడు రోజుల 'దీన్-ఏ-తబ్లిగ్' ఇస్తేమా కడప నగర శివార్లలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. పవిత్ర జుమ్మా ప్రార్థనలతో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక సదస్సుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది ముస్లిం సోదరులు, ఇస్లామిక్ పండితులు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరియు ఆధ్యాత్మిక చింతన పెంచడంలో ఇస్తేమా వంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇస్తేమా నిర్వహణ కోసం తీసుకున్న చర్యలను, కల్పించిన వసతులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మత పెద్దలు మరియు భారీ సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. రాబోయే మూడు రోజుల పాటు ఈ వేదికపై ప్రముఖ ఇస్లామిక్ పండితులచే ధార్మిక ప్రసంగాలు, సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం జరిగే 'దువా' (ప్రత్యేక ప్రార్థన)తో ఈ ఇస్తేమా ముగుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు



## సంత జూటూరులో ప్రైవేటు క్లినిక్ ల తనిఖీ



బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 23: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని ప్రైవేటు క్లినిక్లను నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. క్లినిక్కులతోపాటు ఓ మెడికల్ స్టోర్ లోని మందులను కూడా వైద్యాధికారి పరిశీలించారు. సామాన్య ప్రజలకు ఇచ్చే మందులతో పాటు పశుసంవర్ధక శాఖకు చెందిన మందులను కూడా మందుల దుకాణంలో అమ్ముతూ ఉండటంతో వాటిని కూడా పరిశీలించారు. మందులకు కాలపరిమితి ఉందా లేదా అన్న విషయాలపై కూడా వైద్యాధికారి మందులను పరిశీలించారు. ప్రజలకు అధిక మోతాదు తో కూడిన మందులను ఇవ్వరాదని, ఇంజక్షన్లు కూడా వేయరాదని, క్లినిక్ నిర్వాహకులను వైద్యాధికారి హెచ్చరికలు జారీ చేశారు. క్లినిక్కుల తనిఖీలకు సంబంధించిన నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పంపడం జరుగుతుందని వైద్యాధికారి దినేష్ కుమార్ పేర్కొన్నారు.



## వీధి వ్యాపారుల అభివృద్ధికి ఆర్థిక భరోసా అందించడమే పీఎం స్వా నిధి ముఖ్య ఉద్దేశ్యం : సొసైటీ చైర్మన్ ముర్తుజావలి.

### పీఎం స్వానీధి పథకం ద్వారా 41 1మంది 77.55లక్షల రుణాలు మంజూరు.



నందికొట్కూరు జనవరి 23( నంది పత్రిక) నందికొట్కూరు పట్టణంలో జై కిసాన్ పార్క్ నందు మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం పీఎం స్వానిధి కింద మంజూరైన రుణాల అందజేత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ముర్తుజవాలి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సొసైటీ చైర్మన్ ముర్తు జావలి మాట్లాడుతూ వీధి వ్యాపారులు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపితం కావాలనే ముఖ్య ఉద్దేశంతో పి ఎం స్వామి ది పథకం 2.0 ఎంతో సమర్థవంతంగా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వ్యాపార విస్తరణకు అవసరమైన మూలధనం లభించడంతో వీధి వ్యాపారులు తమ జీవనం ప్రమాణాన్ని మెరుగుపరచుకోవడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం పట్టణంలోనే మొత్తం 411 మంది వీధి వ్యాపారులకు 75 లక్షల 55 వేల రుణాలు మంజూరైన రుణాల విలువను ప్రతిబింబ మెగా చెక్కును సొసైటీ చైర్మన్ ముర్తు జవాలి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి తమ చేతుల మీదుగా మెప్మా, బ్యాంక్ అధికారులు, మున్సిపల్ అధికారుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు బ్యాంక్ అధికారులు మెప్మా సిబ్బంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిన సందర్భంగా బద్వేల్‌లో భారీ రక్తదాన శిబిరం



**బద్వేల్, జనవరి 23 (నంది పత్రిక):**నవ్యాంధ్ర అభివృద్ధి ప్రదాత, మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లోకేష్ ఆశయాలకు అనుగుణంగా ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రితేష్ రెడ్డి స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన కార్యకర్తలు, అభిమానులను ఆయన అభినందించారు. లోకేష్ నాయకత్వంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవలో ముందుండేలా టీడీపీ కృషి చేస్తుందని రితేష్ రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీవివేకవర్ధనిలో ఘనంగా నేతాజీ జయంతి

**కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక):**మండల కేంద్రంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన అపూర్వ త్యాగాలను గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, దేశభక్తి, నాయకత్వ గుణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలన్నారు. విద్యార్థులు నేతాజీ ఆశయాలను జీవితంలో ఆచరించాలని సూచించారు. వసంత పంచమి సందర్భంగా పాఠశాలలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భగ్గుమన్న రాజకీయ విభేదాలు

### ఎమ్మెల్యే పర్యటన రద్దు

**బండిఆత్మకూరు నంది పత్రిక జనవరి23:** బండి ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీలో రాజకీయ విభేదాలు భగ్గుమన్నాయి. ఒక రోడ్డు నిర్మాణ విషయంలో భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం హాజరవుతారని నిర్ణయం జరిగింది. గ్రామంలోని అశ్వర్థ నారాయణ దేవాలయం నుండి కుందూ నది వరకు రోడ్డు వేసేందుకు గాను ఎమ్మెల్యే ఎనిమిది లక్షల రూపాయలను మంజూరు చేశారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రోడ్డు ఏర్పాటుకు గాను నిధులు మంజూరైనప్పటికీ స్థానికులు కొందరు అడ్డగించడం వల్ల రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ప్రస్తుతం ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ మళ్లీ ఆటంకం ఏర్పడవచ్చునని అందరూ భావించారు. అయితే ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థానికులను రోడ్డు నిర్మించే విషయంలో ఒప్పించారు. రెండు రోజుల క్రితం ప్రత్యేకంగా ప్రొక్ లైనర్ ఏర్పాటు చేయించి రోడ్డును చదును చేసే కార్యక్రమానికి పూను కొన్నారు. ఈ రోడ్డుకు సిమెంటు రోడ్డు వేయించేందుకు గాను ఎమ్మెల్యే చేత భూమి పూజ చేయించేందుకు ప్రోగ్రాంను ఖరారు చేయించారు. అయితే ఈ రోడ్డు విషయంలో ఎమ్మెల్యే ఇక్కడికి వస్తే స్థానికుల నుండి ప్రతిఘటన ఏర్పడుతున్న సాకుతో అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు భూమి పూజ కార్యక్రమానికి ఆటంకం కలిగించారు. మండల స్థాయి అధికారులు సైతం ఈ రోడ్డును పరిశీలించి వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే ప్రోగ్రామ్ను అధికారులు నాయకులు మరో ప్రాంతంలో ఖరారు చేయించారు. ఈ విషయం మాజీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డికి ఆగ్రహం తెప్పించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని తాను రోడ్డు నిర్మాణానికి పూనుకుంటే, రద్దు చేయడం ఏమిటని నరసింహారెడ్డి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గ్రామంలో సంబంధం లేని వ్యక్తులు ఇక్కడికి వచ్చి పెత్తనాలు చేస్తే మేము ఎందుకని ప్రశ్నించినట్లుగా తెలుస్తోంది. ఒక దశలో తాను రాజకీయాలకు స్వస్తి చెప్తానని ఖరాఖండిగా చెప్పడంతో ఉన్నపలంగా బండి ఆత్మకూరులో ఎమ్మెల్యే ప్రోగ్రాం అనివార్య కారణాలవల్ల రద్దు అయినట్లుగా మండల పరిషత్ అధికారులు ప్రకటించారు. అయితే నరసింహారెడ్డి ఎవరితో వాగ్వాదానికి దిగారు అన్నది సస్పెన్స్. ఏదో జరిగింది అందువల్లే గ్రామంలో ప్రోగ్రాం రద్దు అయిందంటూ ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశమైంది

# కన్నుల పండుగగా వసంత పంచమి వేడుకలు











### కన్నుల పండుగగా వసంత పంచమి వేడుకలు
### వేడుకగా సామూహిక అక్షరబ్యాస కార్యక్రమం
### వేలసంకెలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రతి ఏట మండలంలోని శివపురం గ్రామ శివారుల్లోని నెల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో సరస్వతీ దేవి పుట్టినరోజును పురష్కరించుకొని వసంత పంచమి వేడుకలు నిర్వహించడం అనవాయితీ. అయితే ఈసారి శ్రీశైలం దేవస్థానం వారు కొలను భారతి ఆలయాన్ని దత్తత తీసుకొని నిర్వహించిన మొదటి వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభంగా జరిగాయి. వేలసంఖ్యలో భక్తులు తెలుగు రాష్ట్రల నుంచి శుక్రవారం వసంత పంచమి వేడుకలు రావడంతో కన్నులు పండుగగా జరిగాయి. భక్తులు అమ్మ వారి ఆశీస్సులకోసం పిల్లలకు మంచి విద్యాబుద్ధులు ప్రసదించాలని సరస్వతీ దేవి నమొస్తూతే అంటూ అమ్మవారిని వేడుకుంటూ దర్శించుకున్నారు

**అమ్మవారికీ ప్రత్యేక అలంకరణ** ఉదయం 4 గంటలకు మంగళవాయిద్యాల నడుమ చారుగోసి నది పవిత్ర జలతో ఆలయ ప్రవేశం గణపతి పూజ అమ్మకి విశేష అభిషేకం శోదసోపచాదరపూజ అదేవిధంగా పూలమాలలతో అలంకరణ వేదపండితులు నిర్వహించాలి.

**పట్టువస్త్రాల సమర్పణ..** సరస్వతీ దేవి అమ్మవారికి శు క్రవారం ఉదయం 5:20 నిముషాలకు శ్రీశైలం దేవస్థానం వారిచే ఏ ఇ వో పణింద్ర ప్రసాద్ ఆలయ చైర్మన్ రమేష్ నాయడు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మంద్ర శివనందరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆర్డివో నాగజ్యోతి, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ కాలను బారతి దేవి ఆలయ చేర్మన్ వెంకటనాయకుడులు ఆద్వర్యంలో ఆలయం సంప్రదాయాలనడుమ అమ్మవారి కీ పట్టువస్త్రాలు అందించారు. అనంతరం అమ్మవారికి వస్త్రాలంకరణ కుంకుమార్చన పుష్పారన పుష్పర్చన బాలభోగనివేదక మహామంగళవంతి తీర్ధప్రసాదాలు నిర్వహించచారు

**వేడుకగా సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమం** కొలను భారతి దేవి ఆలయ సన్నిదిలో చిన్నారుకు అక్షరాబ్యాసం చేయిస్తే విద్యాబుద్ధులు ప్రాప్తిస్తాయని. ముంచి. భవిష్యత్తు ఉంటుందిని భక్తుల ప్రగాడ విశ్వాసం, ఇందులో బాగా సంపదను అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అక్షరాభ్యాసం చేయిస్తే విన్నారుల భవిష్యత్తు దీదీశ్యమానంగా ఉంటుందన్న దృఢ భక్తితో ఆలయం లో సాముహిక అక్షరాబ్యాసాలు వేసుకగా జరిగాయి 810 మంది చిన్నారులకు శ్రీశైలం వేదపండితుల మంత్రికరణల నడుమ వైభవోపేతంగా అక్షరాఖ్యాసాలు నిర్వహించాను.

**సుమారు 25 వేల మంది భక్తులకు అమ్మవారి దర్శనం...** శుక్రవారం వసంతపంచమిని పురస్కరించుకొని అమ్మవారు 25 వేలమంది భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారని వసంతపంచమి: మహోత్సవ ప్రత్యేక అధికారి ప్రణింద్ర ప్రసాద్ వెల్లడించారు.

**అమ్మవారిని దర్శించుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు** వసంత పంచమి రోజున అమ్మవారిని నాగంపల్లి సొసైటీ చెర్మన్ నాగేశ్వరావు యాదవ్, టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, మాజీ కన్వీనర్లు జడ్ నారపు రెడ్డి, జడ్ వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు పోత నారాయణ,శివారెడ్డి, అమర్నాథ్ యాదవ్, బుచ్చిరెడ్డి,ఆర్ ఎం పి రాము, చంటి, సర్పంచ్ నక్క విజయ్ కుమార్, మాడుగుల లింగన్న, పుల్లయ్య గౌడ్, మరియు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్. జడ్పీటీసీ సోమల సుదాకరెడ్డి మండల వైస్సార్సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి ఎంపీపీ కుసుమలత రాష్ట్ర రైతువిభాగం సంయుక్త కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ఇంటలేచ్చువల్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షుడు నారాయణరెడ్డి, నందికుంట సర్పంచు నిత్యలక్ష్మీదేవి, ఎంపీటీసీ బాలరాజు. వైఎస్సార్సీపీ నియోజవర్గ జోనల్ సెక్రటరీ మునిరంగ, తహసీల్దార్లు, ఉమారాణి, చంద్రశేఖర్ నాయక్, గోపాలకృష్ణ తదితరులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకొనేందుకు వచ్చిన భక్తాదులకు కాశిరెడ్డి నాయన ఆశ్రమం. శ్రీశైలం దేవస్థానంవారు. శ్రీ వాసవి మాత ఆర్య వైశ్యలన్నదాన సత్రాలవారు భోజన వసతలు కల్పించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.





## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..
### ఎమ్మెల్యే గిత్త జయసూర్య





**జూపాడుబంగ్లా జనవరి: 23: (నంది పత్రిక)** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన అర్జీలు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి వేగముగా సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలపై కూటమి ప్రభుత్వం అత్యంత కట్టుబాటుతో పనిచేస్తుందని, ప్రతి అర్జీ పై పారదర్శకంగా సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, తమ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమంరెండు సమతూకముతో ముందుకు తీసుకుపోవడానికి పనిచేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, టిడిపి మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, తర్తూరు దేవాదాయ శాఖ కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రమణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, మందడి దొరబాబు రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న, వేణుగోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, రవికుమార్ యాదవ్, శివరామిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ సుధాకర్, తాటిపాడు వీరారెడ్డి, లక్ష్మణ గౌడ్, ప్రభుత్వ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం సద్వినియోగం చేసుకోండి



**బేతంచెర్ల జనవరి 23 (నంది పత్రిక).** ఆంధ్ర ఎంటర్ప్రైజెస్ వారి సహకారంతో, బేతంచెర్ల పట్టణ ప్రజలు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకమును సద్వినియోగపరుచు కొనవలయునని బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. దీనికి ఎటువంటి రుసుము ఒక్క రూపాయి గాని ఎవరికి కూడా ఇవ్వవలసిన అవసరము లేదు.మీకు బ్యాంకు ద్వారా లోన్స్ సౌకర్యం కల్పించి,మీకు ఈ పథకం యొక్క సబ్సిడీని ఇప్పించి, మీకు ఇవ్వడం జరుగుతుంది.కావున బేతంచర్ల ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాల్సిందిగా కోరడమైనదని తెలిపారు

## ముమ్మడి రెడ్డి నారాయణరెడ్డి మృతి కుటుంబాన్ని పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**కాశినాయనా జనవరి 23 (నంది పత్రిక ):**కాశినాయన మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన ముమ్మడి రెడ్డి నారాయణరెడ్డి (వయసు ౘ) గత ఆరు నెలల క్రితం జరిగిన మోటార్ బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, బద్వేల్‌లోని తన కుమారుడు కాంట్రాక్టర్ నాగేందర్ రెడ్డి నివాసంలో చికిత్స పొందుతూ నిన్న తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓబులాపురం చేరుకుని నారాయణరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, నారాయణరెడ్డి గ్రామంలో అందరితో కలిసిమెలిసి మెలిగే వ్యక్తి అని, ఆయన ఆకస్మిక మృతి గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచిందన్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని తెలిపారు.

## బోయలకుంట్ల గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారి నివాసంలో, ఆయన ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున కార్యకర్తల సమూహం మధ్య నారా లోకేష్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువత బాణాసంచా కాలుస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, నారా లోకేష్ గారు యువతకు ఆదర్శ నాయకుడు అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ఆధునిక సాంకేతికత, విద్యా రంగ ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న దూరదృష్టి గల నాయకుడు లోకేష్ గారన్నారు. ముఖ్యంగా ఐటీ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, విద్యా వ్యవస్థలో సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.యువత రాజకీయాల్లో చైతన్యవంతంగా ముందుకు రావడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి లోకేష్ గారి ప్రయాణం ప్రేరణనిస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నాయకుడిగా సరళ స్వభావం, ప్రజల సమస్యలపై స్పందించే తత్వం, కార్యాచరణలో వేగం నారా లోకేష్ గారిని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని శ్రీకాంత్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దళితులపై అక్రమ కేసులు హేయం



**దళితుల పట్ల పోలీసు అత్యుత్సాహం**
**కులం పేరుతో దూషించినా, జీవనోపాధి కి ఆడుపడిన కేసు నమోదు చేయని పోలీసులు**
**దళితులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తాం**
**రాయలసీమ మాల సంఘాల జేఏసీ చైర్మన్ యాట ఓబులేసు**

కొత్తపల్లి -నందిపత్రిక : దళితులపై మాల లపై అక్రమ కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని రాయలసీమ మాల సంఘాల జేఏసీ చైర్మన్ యాట ఓబులేష్ అన్నారు. ఈ మేరకు కొత్తపల్లి మండలం జానాల గూడేనికి చెందిన అక్రమ కేసులో 8 మంది మాలలను రిమాండ్ కు వెళ్లిన బాధిత కుటుంబ సభ్యులను గోకవరం, దుద్యాల గ్రామాల దళిత సర్పంచులతో కలిసి ఆయన శుక్రవారం పరామర్శించి మాట్లాడారు. ఘాట్ బోట్ల పంచాయితీ నేపథ్యంలో అగ్ర కులానికి చెందిన సుధాకర్, మల్లికార్జున, శివ, రమణలను మాల సామాజిక వర్గానికి చెందిన మహిళలు అడిగేందుకు ఇంటివేళ్లగా సామరస్యంగా సమాధానం చెప్పాల్సిన సుధాకర్ మహిళలను కులం పేరుతో దూషించడమే కాకుండా, యస్. సి ల జీవనోపాధి కి అడ్డుపడి, వారిని ఇష్టానుసారంగా వ్యవహరించడంతో పురుషులు అడిగేందుకు వెళ్లగా వారిపైనే దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలోనే ఇరువురి మధ్య తూపులాట జరిగిందన్నారు. అదే సమయంలోనే సుధాకర్ తండ్రి ప్రామాదవశాత్తు కిందపడి చేయి విరిగిందన్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారన్నారు. అయితే కులం పేరుతో దూషించిన సుధాకర్, అయన అనుచర వర్గంపై కేసు పెట్టేందుకు దళిత బాధితులు వెళ్లారన్నారు. అయితే అప్పటికే సుధాకర్ తన రాజకీయ పలుకుబడితో ఎస్ఐ, సీఐ, డీఎస్పీ లతో మాట్లాడి దళితులు స్టేషన్ కు రాగానే వారిని కొత్తపల్లి స్టేషన్ నుంచి ఆత్మకూరు స్టేషన్ కు తరలించారన్నారు. బాధిత దళితుల పక్షాన నిలిచి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాల్సిన సీఐ సురేష్ కుమార్ రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించి టీడీపీ నేత మాండ్రా శివానందరెడ్డి చెప్పినట్లుగా, మాండ్రాకు భక్తి భావం చాటుకునేలా దాదాపు 11 మంది బాధితులపైనే హత్యాయత్నం కేసులు పెట్టి రిమాండ్ కు పంపారని మండిపడ్డారు.



## దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి 11 మందిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన బాధిత దళితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని రాయలసీమ మాల సంఘాల జేఏసీ చైర్మన్ యాట ఓబులేష్ అన్నారు. టీడీపీ నేత మాండ్రా ప్రొద్భలంతో అత్యుత్సాహం ప్రదర్శించిన ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేసి బాధిత దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే దళితులకు న్యాయం జరిగేలా, అగ్రవర్ణాలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసేలా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అదేక్రమంలో బాధిత దళితులకు న్యాయం జరగాలని ఏపీ ఎస్సీ కమిషన్ చైర్మన్, జాతీయ ఎస్సీ చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే బాధిత దళితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈయన వెంట జేఏసీ నాయకులు సంపత్, సందీప్ కిశోర్, పినాకపాణి తదితరులున్నారు.

## వైయస్సార్ పార్టీ బలోపేతం కోసం పనిచేయండి... వైసీపీ జిల్లా అధ్యక్షులు

### కూటమి ప్రభుత్వము పై వారి మద్దతుదారులలో తీవ్ర అసహనం.. మాజీ ఎమ్మెల్యే కాటసాని



బనగానపల్లె జనవరి 23(నందిపత్రిక) వైయస్సార్ పార్టీ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం కోసం గ్రామస్థాయి లో ఉన్న ప్రతి కార్యకర్త, నాయకులు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణం సీఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం ను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ పరిశీలకురాలు కల్పలతా రెడ్డి , వైఎస్సార్సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ జి వెంకటరమణ ,నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి , వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విగ్నేశ్వర్ రెడ్డి , అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమం లో గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, అత్తర్ జాహీద్ హుస్సేన్, అబ్దుల్ ఖైర్,అంబటి రవికుమార్ రెడ్డి,అనిల్,కునుకుంట్ల రామన్న, సన్నల జనార్దన్ రెడ్డి, అబ్దుల్ ఫైజ్, బివి నాగార్జున రెడ్డి , కోవెలకుంట్ల మండల పరిషత్,ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి , వైస్ ఎంపీపీ షాజహాన్, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం లో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలని గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వైఎస్ఆర్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

**బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ** కూటమి ప్రభుత్వం పై మద్దతు ఇచ్చిన సొంత వారిలోనే వ్యతిరేకిత వెళ్లడవుతున్నదని రాబోయే రోజులు వైసీపీ వే అన్నారు. అందువల్ల పార్టీ కోసం కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని పార్టీ ఇచ్చిన పదవులు అలంకారప్రాయంగా లేకుండా పార్టీ కోసం పని చేయండని వైయస్సార్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంలో అధికారుల పనితీరు విడ్డూరంగా ఉందని,కూటమి నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు జాగ్రత్త అని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని అన్నారు.కూటమి ప్రభుత్వంలో అరాచకపాలన కొనసాగుతుందని నాడు కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన వారే నేడు బాధపడుతున్నారని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైయస్ జగన్ 2.0 కాటసాని రామిరెడ్డి 2.0 చూస్తారని అన్నారు.

## డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

### ప్రజా సంఘాల ఐక్యవేదిక

కోయిలకుంట్ల జనవరి 23(నందిపత్రిక) ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలిపునిచ్చింది. శుక్రవారం కోవెలకుంట్ల పట్టణంలో స్థానిక జమ్మలమడుగు సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గత ఏడాది ఇదే రోజు జనవరి 23న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా విగ్రహ ఆవిష్కరణకు సహకరించిన పెద్దలు జి సూర్యనారాయణ రెడ్డి , పేరా శ్రీధర్ రెడ్డి మెట్ల రమేష్ , బత్తుల ఓబులేసు , దేవి జ్యువెలర్స్ బ్రదర్స్ నాగరాజు , రంగమ్మ ,వెంకటయ్య , రాములమ్మ ను ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎం సుధాకర్, వడ్డే సుబ్బరాయుడు, బందెల ఓబులేసు, నవీన్, దండు రామసుబ్బయ్య, అప్ప పోగుల వెంకటసుబ్బయ్య , అందనం దేవరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇప్పటికీ ఆయన రచించిన రాజ్యాంగం అమలులో ఉండటం గర్వించదగ్గ విషయమని వారు ఆయనను కొనియాడారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని రాజ్యాంగం ఒక్క భారతదేశంలో ఉందని ప్రపంచమే మెచ్చుకున్న నాయకునిగా, రాజ నీతిజ్ఞుడుగా ఆయనను స్మరించుకుంటున్నారని గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రెడ్డిపల్లి ఓబయ్య, మహేష్, సుబ్బారెడ్డి, గుర్రప్ప,శేషు,కిరణ్ ,నరేష్ , కోయిల దేవరాజు, నాగయ్య, రఘు, మురళి, రవి,మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విజయవాడలో ఘనంగా 'ఏకాత్మ మానవ దర్శన' 60 వసంతాల వేడుకలు

**- హాజరైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, శ్రీనివాస్ వర్మ, జాతీయ నేత సంతోష్ జీ**
**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన డోన్ బీజేవైఎం నాయకులు**



విజయవాడ, జనవరి 23. 1965లో విజయవాడ వేదికగా జరిగిన భారతీయ జనసంఘ్ జాతీయ సదస్సు 60 వసంతాలు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, విజయవాడ మున్సిపల్ స్టేడియంలో 'ఏకాత్మ మానవ దర్శన పునస్మరణ' కార్యక్రమం రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగుతోంది. బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి గారు, కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ గారు, జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బి.ఎల్ సంతోష్ జీ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ గారు, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్ జీ, మరియు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సునీల్ రెడ్డి గారు హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రిని కలిసిన డోన్ యువమోర్చా నేతలు:** ఈ ప్రతిష్టాత్మక సదస్సులో నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గం నుండి బీజేవైఎం కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డోన్ బీజేవైఎం నాయకులు ఎస్. విజయ భాస్కర్, కొట్టే మల్లికార్జున, సందు అరుణకుమార్, ఎస్. అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ సిద్ధాంతాలపై జరిగిన చర్చలను ఆలకించారు. కార్యక్రమం అనంతరం డోన్ నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం మరియు యువత పాత్రపై వారితో క్లుప్తంగా చర్చించడం జరిగింది.

## కృషిగాయత్రిలో వసంత పంచమి వేడుకలు.





కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక): వసంతి పంచమి సందర్భంగా శుక్రవారం చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని కృషి గాయత్రి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇది చాలా ప్రత్యేకమైన పూజా అని, ఈ వసంత పంచమిని శ్రీ పంచమి అని కూడా అంటారని, ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే వారికి విద్యాబుద్ధులు వికసించి భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు చేరుకుంటారనే నమ్మకం ప్రజల్లో ఉందని కరస్పాండెంట్ మోడెం రవీందర్ గౌడ్ తెలిపారు. అందుకే వసంతపంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులతో సంగీత సాహిత్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి గ్రాయత్రి విద్యాలయ ప్రిన్సిపాల్ మోడెం శోభరాణి, ఇంచార్జి జన్ను రాకేష్, ఉపాధ్యాయురాళ్లు సరస్వతి, స్రవంతి, స్పందన, కవిత, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### కిక్కిరిసిన కమ్మవారిపల్లె



పోరుమామిళ్ల, జనవరి 23(నంది పత్రిక): మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లె గ్రామంలో టీడీపీ యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మండలంతో పాటు చుట్టుపక్కల మారుమూల గ్రామాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో తరలివచ్చారు. వారి హాజరుతో కమ్మవారిపల్లె ఒక్కసారిగా జనసంద్రంగా మారింది. మహిళలు సైతం ఉత్సాహంగా పాల్గొని ఆనంద డోలికల్లో తేలియాడుతూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కమ్మవారిపల్లెలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంతటి జనసంద్రాన్ని చూసి మాటలు రావడం లేదని, తాను రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు తన పూర్తి సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని హామీ ఇచ్చారు.అనంతరం చెరుకూరి రవికుమార్‌తో కలిసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళల సమక్షంలో లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ జనసమూహంతో ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో హైదరాబాద్, నెల్లూరు నుంచి వచ్చిన జబర్దస్త్ కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాలుగు మండలాల నుంచి తరలివచ్చిన వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



వెలుగోడు, జనవరి 23 (నంది పత్రిక): శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రివర్యులు నారా లోకేష్ 43వ జన్మదినం సందర్భంగా వెలుగోడు పట్టణంలోని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తెదేపా నాయకులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడంతోపాటు, వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను సన్మానించారు. అదేవిధంగా ఆశ్రమంలో వృద్ధులను కూడా ఘనంగా సన్మానించి, వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, టిడిపి పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీల్ ఖాన్, అమీర్ హంజ, డాక్టర్ జాకీర్ హుస్సేన్, మండ్ల శంకర్ రెడ్డి, సంజీవరాయ ప్రసాద్, బలుసా రాము, బంకు శీను,బియ్యం ముర్తుజా, ఆసార్ వజీర్,జనసేన శాలు భాష, శివన్న, టైలర్ సయ్యద్, ఎల్లాల సురేష్, అమీర్ ఖాన్, జబీవుల, పాన్ షాప్ ఖాజా,తెలుగు రమణ, శివ, బిస్కెట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సేవా కార్యక్రమాలను చైతన్య కళాభారతి అధ్యక్షులు శ్రీ వాసగిరి విజయభాస్కర్ హర్షం వ్యక్తం చేస్తూ, నారా లోకేష్ గారి జన్మదినాన్ని సామాజిక సేవాకార్యక్రమాలతో నిర్వహిం చడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు , నంది పత్రిక... ..జిల్లాలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు కల్పించాలని మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు.శుక్రవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సాంకేతిక విద్య మరియు వివిధ శిక్షణ ల కు సంబంధించిన అధికారులతో ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధికారులతో మాట్లాడుతూ...అప్రెంటిస్‌షిప్‌ల కోసం పెద్ద పరిశ్రమలతో ×ు× మరియు పాలిటెక్నిక్ కోర్సులను లింక్ చేయండని ఆదేశించారు.స్కిల్ సెంటర్లు , జవీజూజలు , స్కిల్ డెవలప్మెంట్ హబ్‌లు , స్పోక్స్ మరియు స్కిల్ కాలేజీలను 100 శాతం వినియోగించుకునే చర్యలు తీసుకోవాలని , నైపుణ్యం పోర్టల్ ద్వారా నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను అంచనాలు వేసుకునే చర్యలు తీసుకోవాలని , ఏపీ ఎస్ ఎస్ డి సి, ఎస్ ఇ ఈ డి ఏ పి, ఎన్ఏసి సంస్థల ద్వారా స్వల్పకాలిక నైపుణ్య కోర్సుల కోసం నిరుద్యోగులకు అవగాహన కల్పించడం మరియు శిక్షణకు నమోదులు చేయించాలని నైపుణ్యం పై ఉచిత ఆన్‌లైన్ కోర్సులలో అవగాహన కల్పించడం మరియు నమోదు కార్యక్రమాలు చేయవలసిందిగా ఆదేశించారు.ప్రభుత్వం కల్పిస్తున్న విదేశీ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ల గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. కోర్స్ కంప్లీట్ అయిన తర్వాత వెంటనే అప్రెంటిషిప్ కు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని అప్రెంటిషిప్ పూర్తి చేసుకున్న వారు వెంటనే అందుబాటులోకి వచ్చిన మొదటి ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వీటన్నిటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు , అప్రెంటిస్ అవకాశాలు కల్పించి నిరుద్యోగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు.ఈ సమావేశానికి డిఆర్డిఏపిడి రమణారెడ్డి , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , ఏపీఎంఐపీ పిడి సుధాకర్ , ఐటిఐ కాలేజీల కన్వీనర్ నాగరాజు , క్లస్టర్ యూనివర్సిటీ డీన్ అక్తర్ భాను , స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ , పాలిటెక్నికల్ కాలేజీల కన్వీనర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమక్షంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



జూపాడుబంగ్లా జనవరి: 23: (నంది పత్రిక) జూపాడు బంగ్లా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. లోకేష్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. పాఠశాల నందు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య అనంతరం పిల్లలకు బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రవికాంత్ కేసీ కెనాల్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు తర్తూరు దేవదర్శక కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి ,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, యూనిట్ ఇంచార్జ్ రమణారెడ్డి, రవి కుమార్ యాదవ్, వీరారెడ్డి, జంగాల పెద్దన్న, సుధాకర్, లక్ష్మణ్ గౌడ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో అన్న క్యాంటీన్ల నిర్వహణపై ఫిర్యాదులు అందితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు..





### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 23 నంది పత్రిక భీమవరం పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను అంతా పరిశీలించారు. ఉదయం అల్పాహారం స్వీకరిస్తున్న వారితో కొంతసేపు మాట్లాడి అన్న క్యాంటీన్లో వడ్డిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యత, రుచి, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎక్కువమంది ఆహార పదార్థాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి మాత్రం మధ్యాహ్నం భోజనంలో అన్నం సరిగ్గా ఉడకడం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా స్వయంగా అల్పాహారం రుచి చూశారు. అనంతరం క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారమైన ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆహారానికి ఇబ్బంది పడకుండా అన్న క్యాంటీన్లను నిర్వహిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చే ప్రజలు అల్పాహారం, భోజనం కొరకు ఎక్కువ మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టలేని పరిస్థితిలో ఆహారాన్ని కూడా తీసుకొని పరిస్థితి ఉండకూడదనే ఆలోచన చేసి ఒక పూటకు కేవలం ఐదు రూపాయలు చొప్పున ఆహారాన్ని అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. దీనిని ప్రజలు సక్రమంగా వినియోగించుకునేందుకు క్యాంటీన్ నిర్వాహకులు పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యమైన వస్తువులతో, రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని, ఏదైనా ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ఆహార పదార్థాలను వడ్డించేవారు తప్పనిసరిగా గ్లౌజులు ధరించాలని, క్యాంటీన్ లోపల, బయట, హ్యాండ్ వాష్ ఏరియాలో చాలా పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. జిల్లాలో అన్న క్యాంటీన్ల నిర్వహణపై ప్రజల అభిప్రాయాలను సేకరించిన సందర్భంలో సంతృప్తి స్థాయి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేలా మున్సిపల్ కమిషనర్లు ఎప్పటికప్పుడు క్యాంటీన్లను, ఆహార పదార్థాలను ఆకస్మికంగా తనిఖీ చేసి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలో అన్న క్యాంటీన్ లపై ఫిర్యాదులు ఉంటే మున్సిపల్ కమిషనర్ కు తెలియజేయవచ్చునని, నిర్వహణ లోపాలు ఉంటే నిర్వాహకులపై చర్యలు తప్పవని మరొకసారి హెచ్చరించారు.

అనంతరం భీమవరం ఏరియా హాస్పిటల్ వద్ద ఆక్రమణలు తొలగించిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆక్రమణదారులు ఎక్కడ ఉంటున్నారు ఆరా తీశారు. ఖాళీ స్థలంలో గ్రీనరీని అభివృద్ధి చేయాలని, టు వీలర్ పార్కింగ్ ను కొంతకాలం ప్రయోగాత్మకంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఏరియా హాస్పిటల్ వద్ద ఉన్న వంతెనపై నాలుగు చక్రాల వాహనాల రాకపోకలను నిరోధించేందుకు హర్డిల్స్ ఏర్పాటు ఎలా ఉందని అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనాలు మాత్రమే వెళ్లేలా ఏర్పాటు చాలా బాగుందని, అన్ని వాహనాలు వెళ్లడం వలన తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి చాలా ఇబ్బంది పడేవారుమని ఇలాగే కొనసాగించాలని వారు జిల్లా కలెక్టర్కు విన్నవించడం జరిగింది. ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ ఏ.రాంబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి పార్థసారథి, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్...





### యువతరానికి, తెలుగుదేశం పార్టీకి ఆశాజ్యోతి నారా లోకేష్.... తన పనితీరుతో ప్రధాని మోడీ ప్రశంసలు అందుకున్న యువ నాయకుడు లోకేష్... నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే బండారు...

కొత్తపేట చీఫ్ బ్యూరో జనవరి 23 నంది పత్రిక తాతకు తగ్గ మనవడు, తండ్రికి తగ్గ తనయుడు, యువ మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయుడు తరహాలో విజనరీ నాయకునిగా, ప్రజా నేతగా, ఉజ్వలమైన భవిష్యత్తుతో మరిన్ని ఉన్నత రాజకీయ శిఖరాలు అధిరోహిస్తారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా బోడిపాలెం వంతెన దగ్గర కనకదుర్గమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి వారి ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదుపరి రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రావులపాలెం శ్రీకృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మొత్తం 41 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యనభ్యసించి, రాజకీయాల్లోకి వచ్చిన మొదట్లో సంక్షేమ పథకాల అమలు కోసం నారా లోకేష్ సూచించిన డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) విధానాన్నే నేడు దేశమంతా అనుసరిస్తోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గుర్తు చేశారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అటువంటి విధానాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అన్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చాక ప్రత్యర్థుల నుంచి అనేక రకాల దుష్ప్రచారాలను, విమర్శలను ఎదుర్కొన్నారని, అయినా అమేయమైన ధైర్యంతో ముందుకు సాగి గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. 2014- 19 మధ్య పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఆ శాఖకే వన్నె తెచ్చేలా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలతో జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు స్వీకరించడం మనం చూసామన్నారు. 2019 తరువాత జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తూ, తెలుగుదేశం పార్టీని మనుగడ లేకుండా చేయాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తూ, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేస్తూ పాలన సాగించిన కాలంలో నారా లోకేష్ సాహసోపేతంగా వాటన్నిటిని ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో కార్యకర్తలకు అండగా నిలబడ్డారన్నారు. యువగళం పాదయాత్రతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర చెయ్యకుండా వ్యాన్లు, మైకులు సీజ్ చేయడం, వాలంటీర్లను అరెస్టు చేయడం వంటి ఎన్నో దుర్మార్గాలు నాడు జగన్ చేసినా ధీటుగా ఎదుర్కొని, ప్రజల్లోకి వెళ్లారని, ఇదే సమయంలో చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేస్తే పాదయాత్రను తాత్కాలికంగా ఆపివేసి ఆయనకు,పార్టీకి అండగా నిలిచి మరలా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పాదయాత్ర పూర్తి చేశారన్నారు. ఈ విధంగా ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకుని పట్టు వదలని విక్రమార్కుడిలా 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచి 39 సంవత్సరాలు అయిందని, అటువంటి నియోజకవర్గంలో 2019లో నారా లోకేష్ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయారని, అయినా పట్టు వదలకుండా ఎక్కడ ఓడిపోయానో అక్కడే గెలవాలని ఆ నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ ఆ నియోజకవర్గాన్ని కంచుకోటలా మార్చుకుని 91వేల ఓట్లతో రాష్ట్రంలోనే రెండవ అత్యధిక మెజారిటీతో నారా లోకేష్ గెలిచారని కొనియాడారు. సాధారణంగా మంత్రిత్వ శాఖల్లో బరువు బాధ్యతలతో కూడుకున్న విద్యాశాఖను తీసుకోవడానికి ఎవరు ముందుకు రారని అయితే నారా లోకేష్ ఆ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నారన్నారు. మెగా డీఎస్సీతో 16,500 మంది ఉపాధ్యాయులను నియమించారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మొదలైన పథకాలతో విద్యా వ్యవస్థను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.ప్రస్తుతం కూడా ఆయన దావోస్ పర్యటనలో ఉన్నారని గుర్తు చేశారు.గతంలో దావోస్ వెళ్దాము అంటే జనవరి నెలలో చలి ఎక్కువగా ఉంటుంది అని మానివేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, ఈ వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నారన్నారు.పదహారు నెలల్లోనే రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు తెచ్చిన ఘనత నారా లోకేష్ దన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్థానిక అంధుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం,జొన్నాడ గౌతమీ నది ఇసుకలో నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో శాండ్ ఆర్ట్ రూపొందించారు.



### కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో 'ఎ' గ్రేడ్ సాధించాలి

#### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల బ్యూరో, జనవరి 23(నంది పత్రిక):- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లో ప్రస్తుతం 'బి', 'సి' గ్రేడ్లలో ఉన్న ప్రభుత్వ శాఖలు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి 'ఎ' గ్రేడ్ సాధించాల్సిందిగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శాఖల వారీగా నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ప్రగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలకు కలిపి కేటాయించిన 312 పారామీటర్లలో ప్రస్తుత గణాంకాల ప్రకారం జిల్లాలో 30 శాఖలు 'బి' గ్రేడ్‌లో, 45 శాఖలు 'సి' గ్రేడ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు సమిష్టిగా కృషి చేసి తమ పనితీరును మెరుగుపరుచుకుని 'ఎ' గ్రేడ్ సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం 'సి' గ్రేడ్‌లో వ్యవసాయం, ఉద్యాన శాఖ, సెరికల్చర్, రిజిస్ట్రేషన్, ఫిషరీస్, ఫారెస్ట్, స్కూల్ ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్, పోలీస్ శాఖలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 'బి' గ్రేడ్‌లో ఆర్ అండ్ బి, హౌసింగ్, ఇండస్ట్రీస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ తదితర శాఖలు ఉన్నాయని తెలిపారు. ఈ శాఖలు తమ గ్రేడింగ్‌ను మెరుగుపరుచుకునేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థూల ఉత్పత్తికి సంబంధించిన కీలక ఆర్థిక సూచీలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ సూచీల ఆధారంగానే జిల్లా అభివృద్ధి స్థాయిని అంచనా వేయబడుతుందని కలెక్టర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలులో తక్కువ శాతం నమోదైన విభాగాల్లో లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి నెలా 5వ తేదీ లోపు సంబంధిత హెచ్‌ఓడీలు స్వయంగా డేటాను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ ఓబులేషు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు.





కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక):కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని సమత ఇంటిగ్రేటెడ్ ప్లేవే పాఠశాలలో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతి మాత పూజ, అభిషేకం, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వేద పండితులు అనంతరామయ్య ఆచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులు, స్కూల్ పిల్లలు సరస్వతి మాత శ్లోకాలు వల్లే వేస్తూ సరస్వతి మాత గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాణాల నాగరాజు మాట్లాడుతూ సరస్వతి మాత కృపా కటాక్షాలు ప్రతి ఒక్క విద్యార్థి మీద ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా ఈ సంవత్సరం నర్సరీలో అడ్మిషన్ పొందే ప్రతి ఒక్క విద్యార్థికి పూర్తిగా ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పండితుల కరుణాకర్ రావు, బేబీ సరోజినీ, అల్లం జ్యోతి, ముత్యాల ప్రజ్ఞ శ్రీ, లలిత, పద్మ, సిమ్రాన్, భాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ న్యూఢిల్లీ ఆదేశాలు ప్రకారం జిల్లాలో పురపాలక సంఘాలు లక్ష్యాలను అధిగమించాలి.

**క్రమం తప్పకుండా ప్రతి ఇంటినుండి తడి,పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలి. పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించవలసిన బాధ్యత మనందరిపై ఉంది. - పురపాలక సంఘాలు ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, పట్టణాలను సుందరవదనంగా తీర్చిదిద్దవసిన బాధ్యత మున్సిపల్ కమిషనర్లదే. - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**



ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి 23: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ం) న్యూఢిల్లీ ఆదేశాలు మేరకు "ఘన వ్యర్థాలు నిర్వహణ మరియు ద్రవ వ్యర్థాలు నిర్వహణ స్థితిపై" జిల్లాలో నగర పాలక సంస్థ కమిషనరు, పురపాలక సంఘం కమిషనర్లులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కొక్క పురపాలక సంఘం పరిధిలో ఎన్ని కుటుంబాలు నివసిస్తున్నాయి, క్లాప్ మిత్రాలు ఎంత మంది ఉన్నారు, ఎన్ని వాహనాలు ఉన్నాయి, పనిచేసేవి ఎన్ని, పనిచెయ్యని వాహనాలు ఎన్ని తదితర అంశాలుపై పురపాలక సంఘాలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ం) ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఘనవ్యర్థాలు నిర్వహణ మరియు ద్రవవ్యర్థాలు నిర్వహణ అంశాలుపై సమగ్రంగా డేటా ధ్రువీకరణ మరియు సమ్మతి ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ం) ఎప్పటి కప్పుడు నివేదికలు కోరుతూ మెరుగైన నిర్వహణ రాష్ట్రంలో, జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేసి 2028 నాటికి వ్యర్థాలు నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి, మంచి ఫలితాలు సాధించాలని ఆదేశాలు జారీ చేస్తోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని అందుకు అనుగుణంగా మన లక్ష్యాలను అధిగమించాలని అన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు తమ పరిధిలో అమలు అవుతున్న ఘనవ్యర్థాలు, ద్రవవ్యర్థాలు సేకరణ, చెత్తనుండి సంపదను సృష్టించే కేంద్రాలు పనితీరు, త్రాగునీటిని శుద్ధి, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలకు సంబంధించిన తాజా సమాచారం ఖచ్చితంగా సేకరించి సంబంధిత అధికారులు జిల్లాకు నివేదించాలని తెలిపారు. పురపాలక సంఘాలు ప్రజలకు మంచి సేవలు అందిస్తూ, పట్టణాలను సుందరవదనంగా తీర్చిదిద్దవసిన బాధ్యత మున్సిపల్ కమిషనర్లదేనని స్పష్టం చేశారు. ప్రతి స్థానిక సంస్థలు తమవద్ద ఉన్న మౌలిక సదుపాయాలు, వ్యర్థాలు శుద్ధి యూనిట్లు, ప్రస్తుత నిర్వహణ స్థితి, లోపాలు, తీసుకుంటున్న చర్యలు వివరాలను స్పష్టంగా నమోదు చెయ్యాలని డేటా ఆధారంగా చీ+ంకు సమగ్ర నివేదిక సమర్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ఘన మరియు ద్రవవ్యర్థాలు సమర్ధ నిర్వహణ ఎంతో కీలకమని, ఈవిషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే అధికారులను శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు స్వచ్ఛమైన పరిసరాలు సాధనకు ఈ చర్యలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏలూరు నగర పాలక సంస్థ కమిషనరు ఏ.భాను ప్రతాప్, అడిషనల్ కమిషనరు కె.శ్రీనివాసు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ఎ.యస్.మూర్తి, నగర పాలక సంస్థ ఇఇలు కె. ఫణిభూషణ్, ఇ.సురేంద్రబాబు, కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ఏర్పాటు....

### సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత....




**నంద్యాల క్రైం, జనవరి23(నంది పత్రిక):–** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో పంచాయతీరాజ్ శాఖ డి.ఈ నాగ శ్రీనివాసులు పూజలు..!

### -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

**ఎస్.కొత్తూరు. జనవరి 23 . (నంది పత్రిక ):**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో బనగానపల్లె పంచాయతీరాజ్ శాఖ డీ.ఈ బిల్లీ నాగ శ్రీనివాసులు శుక్రవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మహానంది, జనవరి 23 (నంది పత్రిక):–** ఆంధ్రప్రదేశ్ విద్యా,ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మహానంది తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగపుల్లయ్య,కాకర్ల పుల్లయ్య, ఉప సర్పంచ్ వుశేని,కేశాలు,జయరామ్, సాయిబాబా,నాగేంద్ర,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. మరియు మండలం లోని గోపవరం, మహానంది, పలు గ్రామాల్లో జన్మదిన ఘనంగా వేడుకలు నిర్వహించారు. గోపవరం గ్రామ సమీపంలోని సెయింట్స్ జోసెఫ్ మానసిక వికలాంగుల పాఠశాలలో మాజీ సర్పంచ్ చింతం రాముడు, తెలుగంగ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్, మహానందిలోని ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో టిడిపి నాయకులు గంగిశెట్టి మల్లికార్జునరావు, పటాల శ్రీను, ఉమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి.




**కేసముద్రం, జనవరి 23(నంది పత్రిక):**తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు కేసముద్రం మండల కార్యదర్శి జల్లే జయరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలో కేసముద్రం మండల మున్సిపాలిటీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కార్యదర్శి టేకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపల్ కార్యాలయ మేనేజర్ సంపత్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాల స్థానంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్లను రద్దు చేయాలని, రైతులకు నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ చట్టం 2025ను రద్దు చేయాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న ఎంజీఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని కొనసాగించాలని, మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలన్న తదితర డిమాండ్ల పరిష్కారంకై జాతీయ కార్మిక సంఘాల ఫెడరేషన్ పిలుపు ఇచ్చిన 2026 ఫిబ్రవరి 12న జరిగే ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో కేసముద్రం మండలం లోని రైతులు, కార్మికులు, ప్రజలు, మేధావులు అందరు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుంచు కొమురయ్య పాల్గొన్నారు.

# భవిష్యత్ నాయకుడు నారా లోకేష్

### తండ్రికి తగ్గ తనయుడు లోకేష్

### ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప





**ఆదోని ప్రతినిధి, జనవరి 23, నంది న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఆదోనిలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అధ్యక్షతన తెలుగు యువత నాయకులు మారుతి నాయుడు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన పురస్కరించుకొని స్థానిక నిర్మల్ టాకీస్ ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్త దాన శిబిరానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్త దాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. అనంతరం భారీ కేకును మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఎమ్మెల్సీ బీటి నాయుడు ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే కాలానికి కాబోయే సీఎం నారా లోకేష్ అని వారు తెలిపారు వారు తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్నారని, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న యువ మంత్రి నారా లోకేష్ అని ఆయన సేవలను కొనియాడారు.

**చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.** రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో స్థానిక జీవనజ్యోతి అనాధ ఆశ్రమంలో అనాధల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు.. ముందుగా భారీ కేక్ తో సంబరాలు అంబరాన్ని అంటాయి. అనంతరం అనాధలకు బ్రెడ్ , పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు నారా చంద్రబాబునాయుడు కుమారుడు నారా లోకేష్ అని ఆయన జోష్యం చెప్పారు. చిన్న వయసులోనే తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో తనదైన శైలి తో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. విద్యావంతుల చేతిలో రాష్ట్రము ఉంటే ఈ రాష్ట్ర ప్రజల బిడ్డల భవిష్యత్ మెరుగుపడుతుందని పేర్కొన్నారు. క్రైమ్ రేట్ ఉన్న వారిని అధికారంలోకి తీసుకొస్తే రాష్ట్రాన్ని మొత్తం క్రైమ్ రేట్ గా మార్చే పార్టీ జగన్మోహన్ రెడ్డి పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆళ్లగడ్డ అభివృద్ధికి మరెన్నో పరిశ్రమలు

### -జాబ్ మేళాలో 250 మందికి ఉద్యోగాలు

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 23, నంది పత్రిక** మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆళ్లగడ్డ అభివృద్ధికి మరెన్నో పరిశ్రమలు తీసుకొస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో యువతుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించారు. టాటా ఎలక్ట్రానిక్స్ స్కేలిన్ వర్క్స్ భాగస్వామ్యంతో 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా ఇందులో 250 మంది సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టాటా కంపెనీలో ఉద్యోగం ఒక మంచి అవకాశమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ, యువకులకు అందరికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ మనకు ఎంతో అండగా ఉండి ఆళ్లగడ్డ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారని ఆమె తెలిపారు. నారా లోకేష్ కు ఆళ్లగడ్డ ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఆమె తెలిపారు.



# వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఇసుక నిల్వలను ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి:

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 23 నంది పత్రిక.** రానున్న వర్షాకాలం సీజన్ దృష్టిలో ఉంచుకొని జిల్లాలో అవసరమైన ఇసుక నిల్వలను ముందస్తు సిద్ధంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన శుక్రవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం సంబంధిత కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి, సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఇసుక కొరత ఏర్పడకుండా అవసరమైన స్టాకును ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం జిల్లాలో ఏర్పాటు చేసిన ఏడు ఎండిఎల్ పాయింట్స్ నందు 1,32,954 మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ ఉంచడం జరిగిందని, ఇప్పటివరకు 17,052 మెట్రిక్ టన్నులు మాత్రమే వినియోగించుకోవడం జరిగిందని ఇంకా 1,15,902 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంవత్సరం జనవరి నుండి జూన్ 2026 వరకు, రానున్న వర్షాకాలం సీజన్ జూన్ నుండి అక్టోబర్ వరకు దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఇసుకను ముందస్తుగా స్టాక్ పాయింట్లు వద్ద నిల్వ ఉంచాలన్నారు. గత సంవత్సరం లక్ష్యానికి అదనంగా 10 శాతం పెంచి ఈ సంవత్సరం 1,46,249 మెట్రిక్ టన్నుల ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లాలో కొన్ని స్టాక్ పాయింట్ ల నందు ఇసుక నిల్వలు అధికంగా ఉన్నాయని, దీనికి కారణం తూర్పుగోదావరి జిల్లా పెండ్యాల రీచ్ నుండి నేరుగా కొనుగోలు చేయుటకు లబ్ధిదారులు ఆసక్తి చూపుతున్నారని, రిచ్ కి .. స్టాక్ పాయింట్ కు ధరలో వ్యత్యాసం కూడా ఒక కారణంగా ఉందని, ఎం.డి.ఎల్ పాయింట్స్ అనుమతితో నేరుగా రిచ్ నందు ఇసుకను పొందుటకు అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా ఎండీఎల్ నిర్వహకులు కోరడం జరుగుచున్నదని జిల్లా మైన్స్ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, ఈ అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి, ఆరుగొలను, పెంటపాడు మండలం ప్రత్తిపాడు లలో అక్రమ ఇసుక నిలువలను గుర్తించి పోలీస్, రెవెన్యూ, మైన్స్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ లో సీజ్ చేసిన 2,769.60 మెట్రిక్ టన్నుల ఇసుకను మండల తహసిల్దారులకు అప్పగించి ప్రభుత్వ పనుల నిమిత్తం టన్ను ఒక్కింటికి రూ.450/– లు చెల్లించి వినియోగించుకునేందుకు పరిశీలించాలని మైన్స్ అధికారులు ఆదేశించారు. అక్రమ ఇసుక నిల్వదారులకు జారీ చేసిన మొదటి నోటీసుకు వివరణ సరిగా లేనందున, మరొకసారి నోటీసు ఇచ్చి తదుపరి చర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. జిల్లా నుండి ఇసుక అక్రమ రవాణా నిరోధించేందుకు జిల్లా సరిహద్దు మూడు వైపులా తాడేపల్లిగూడెం, చించినాడ, సిద్ధాంతం నందు చెక్ పోస్ట్ లు ఏర్పాటుకు పోలీస్, రెవెన్యూ, మైన్స్ అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెనుగొండ మండలం సిద్ధాంతం, నడిపూడి, ఆచంట మండలం కరుగోరుమిల్లి, కోడేరు గ్రామాల నదీ పరివాహక ప్రాంతంలో ఇసుక డిపాజిట్స్ ను ప్రజలు వినియోగించుకొనుటకు సి ఆర్ జెడ్ నిబంధనలను, రెగ్యులర్టీస్ ను పరిశీలించి సంబంధిత నివేదికను అందజేయవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి జి.వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు, తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు..

# జనవరి 29 పెనుమంట్రలో ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం నిర్వహణ..

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 23 నంది పత్రిక** ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అదనంగా, జనవరి 29న పెనుమంట్ర ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజలు ప్రత్యేక పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

# ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, జనవరి 23(నంది పత్రిక):–** భారత ఎన్నికల సంఘం స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని 2011 సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ శాఖల సిబ్బందితో కలెక్టర్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై సంపూర్ణ విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉంటామని; మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, చేర్పులు–తొలగింపులు, మార్పులు, తప్పుల్లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంపు కోసం తీసుకోవాల్సిన చర్యలు, అలాగే 1819 సంవత్సరాల వయస్సు గల యువత ఓటరు నమోదు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

# సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించిన నిర్మాత ఎస్కేఎన్

ప్రముఖ సినీ నిర్మాత ఎస్కేఎన్, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తన పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, సినిమాతో పాటు నటీనటులను లక్ష్యంగా చేసుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com